https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారధ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 318 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | మంగళవారం, సెప్టెంబర్,22, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

## సోనియా గాంధీ ఓటర్ జాబితా వివాదం
## కింది కోర్టు ఉత్తర్వులను కొట్టేసిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,21:**భారత పౌరసత్వం పొందడానికి ముందే, 1980 ఓటర్ల జాబితాలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పేరును చేర్చారనే ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ కోర్టు రద్దు చేసింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఇవాళ తీర్పును వెలువరించారు. దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల సరైన కారణాలు, ఎలాంటి విశ్లేషణ లేకుండా ఉన్నాయని కోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి చట్టబద్ధమైన విచారణ జరపాలని ఆదేశిస్తూ ఈ వ్యవహారాన్ని మెజిస్ట్రేట్ కోర్టుకు తిరిగి పంపింది. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు సెప్టెంబర్ 29కి వాయిదా వేసింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 1983లో అధికారికంగా భారతీయ పౌరసత్వం పొందడానికి 3 సంవత్సరాల ముందే, అంటే 1980 జనవరిలో న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో తన పేరును చేర్చుకోవడానికి తప్పుడు పత్రాలు ఉపయోగించారని ఆరోపిస్తూ న్యాయవాది వికాస్ త్రిపాఠి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 1982లో ఎన్నికల సంఘం కొన్ని అనర్హతల కారణంగా ఆ పేరును తొలగించిందని, ఆ తర్వాత 1983లో పౌరసత్వం పొందిన తరువాత మళ్లీ పేరు నమోదు చేసుకున్నారని




పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిదర్యాప్తు చేపట్టాలని కోరగా, గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఆ పిటిషన్‌నుకొట్టివేసింది. తాజాగా ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను విచారించిన ప్రత్యేక కోర్టు, దిగువ కోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తూ తగిన విచారణ జరపాలని ఆదేశించింది.

## అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ..
## సుప్రీంకు సిట్ నివేదికలో షాకింగ్ విషయాలు..!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,21:**సంచలనం సృష్టించిన అయోధ్య రామమందిరం విరాళాల చోరీ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు ఈ కేసులు దర్యాప్తు చేస్తున్న సిట్ సోమవారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఆ చోరీ దృశ్యాలు సీసీ టీవీ కెమెరాల్లో రికార్డు అయినట్లు తన నివేదికలో వెల్లడించింది. విరాళాల చోరీ కేసుకు సంబంధించి ఎస్ఐటీ సమర్పించిన పురోగతి నివేదికను ఇవాళ సుప్రీంకోర్టు సమీక్షించింది. ఈ సందర్భంగా విచారణ వివరాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి వివరించారు. సిట్ దర్యాప్తు దాదాపు పూర్తయిందని సెప్టెంబర్ 25 నాటికి చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్లు సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. దర్యాప్తులో ఇప్పటివరకు జరిగిన అరెస్టులు, సేకరించిన ఆధారాల వివరాలను కూడా కోర్టుకు వివరించారు. చార్జ్‌షీట్ దాఖలైన తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత మేజిస్ట్రేట్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. విరాళాల చోరీ కేసులో నిందితులను గుర్తించేందుకు సుప్రీంకోర్టు రికార్డులోకి తీసుకుంది. సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాక్ష్యాలను లోతుగా విశ్లేషించిన ఎస్ఐటీ భక్తులు సమర్పించే విలువైన కానుకలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా రసీదులు తయారుచేసి, వాటిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×) లాకర్‌లో భద్రపరుస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న 8 మంది నిందితులు అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రమాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్ అలియాస్ టిన్నులతో పాటు ఇతరులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. వీరిపై భారతీయ న్యాయ సంహిత (దీచీా), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు.



కాగా విచారణ సందర్భంగా పిటిషనర్లు సిట్ స్టేటస్ రిపోర్టు కాపీని తమకు ఇవ్వాలని కోరగా అందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారాన్ని సెషన్స్ జడ్జి పరిధి నుంచి బయటకు తీసుకురావడం తమకు ఇష్టం లేదని చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

మరింత దర్యాప్తు అవసరమని భావిస్తే తగిన ఆదేశాలు ఇస్తామని తెలిపింది. విరాళాల చోరీ వివాదం నేపథ్యంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అగ్రనేతలు చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను పదవుల నుంచి తొలగించారు. పరిపాలననుపారదర్శకంగా మార్చేందుకు అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమించింది.

## ఎర్రవల్లి 325 లో హద్దుల వేట..
## రైతుల సమక్షంలో కొలతలు

ములుగు : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్‌లో భూముల సర్వే ప్రక్రియ నాలుగో రోజూ కొనసాగింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఉన్న భూములకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో హద్దులు, విస్తీర్ణం, భూ యజమానుల వివరాలను సేకరిస్తున్నారు. సోమవారం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో వివిధ ప్రాంతాల్లో కొలతలు చేపట్టారు. ఇప్పటికే సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసిన అధికారులు.. వారి వద్ద ఉన్న పట్టాలు, పాస్‌బుక్‌లు, ఇతర భూ పత్రాలను పరిశీలిస్తున్నారు. సర్వే సమయంలో రైతులను కూడా తమ భూముల వద్దే ఉండేలా చేసి, కొలతలు మరియు హద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కల్పించారు. భూ సర్వే జరుగుతున్న తీరును రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ షమినా బేగం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే మ్యాపులు, పాత రెవెన్యూ రికార్డులు, ధరణి వివరాలను పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. భూములకు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. 325



సర్వేనెంబర్ పరిధిలో ప్రభుత్వ, పట్టా భూముల వివరాలతో పాటు హద్దులు, విస్తీర్ణం తదితర సమాచారాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు. నాలుగు రోజులుగా సేకరించిన వివరాలను సమగ్రంగా క్రోడీకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు సమాచారం. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉండటంతో స్థానిక రైతుల్లో ఆసక్తి నెలకొంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు
## తాతా మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు

### అసెంబ్లీ స్పీకర్ ను దూషించిన కేసు



అరెస్టు చేయవద్దంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలంటూ మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అసభ్య పదజాలంతో దూషించారనే ఆరోపణల కేసులో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. నాంపల్లి సీనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన అరెస్ట్, రిమాండ్ నిరాకరణ ఉత్తర్వులను సవాలు చేస్తూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం, ఈ వ్యవహారంలో తమ సమాధానాన్ని వివరణాత్మకంగా కౌంటర్ దాఖలు చేయాలని ఇద్దరు ఎమ్మెల్సీలకు అధికారిక నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు కోర్టు ఎదుట వాదనలు వినిపిస్తూ, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అత్యంత అనుచిత పదజాలంతో దూషించడమే కాకుండా... విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులపై కూడా దాడులకు తెగబడ్డారని తెలిపారు. వీరిద్దరి అరెస్టును, రిమాండ్‌ను అడ్డుకుంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. ఇరు వర్గాల ప్రాథమిక నివేదికలను పరిశీలించిన హైకోర్టు, తదుపరి స్పష్టత కోసం ఎమ్మెల్సీల కౌంటర్ దాఖలుకు ఆదేశిస్తూ తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

## నిజామాబాద్‌లో ఏసీబీ దాడులు.. ఇద్దరు ఉద్యోగుల పట్టివేత



నిజామాబాద్ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడం కలకలం రేపింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రిటైర్డ్ అయిన కార్పొరేషన్ ఉద్యోగి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఫైల్ ప్రిపేర్ చేయడానికి రూ.35 వేలు లంచం డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌తో పాటు మరో ఉద్యోగిని రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సొంత ఉద్యోగుల బిల్లుల విషయంలో లంచం డిమాండ్ చేసిన వ్యవహారంపై ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో వల పన్ని ఇద్దరు ఉద్యోగులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

తన తల్లికి సంబంధించిన రిటైర్మెంట్ బిల్స్ క్లియర్ చేయడానికి కార్పొరేషన్‌లోని అకౌంట్స్ సెక్షన్‌లో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ మొదట రూ.15 వేలు లంచం డిమాండ్ చేశాడు. తరువాత శనివారం మళ్లీ ఫిర్యాదుదారుకు ఫోన్ చేసి, మీ అమ్మకు సంబంధించిన మూడు ఇంక్రిమెంట్స్ ల్యాప్స్ అయ్యాయని, ఈ కారణంగా రూ.3 లక్షల వరకు నష్టం జరుగుతుందని చెప్పాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ నష్టం కలగకుండా ఉండాలంటే నిష్ణాతులైన ప్రైవేట్ వ్యక్తులతో ఇంక్రిమెంట్స్ ఫైల్ ప్రిపేర్ చేయించడానికి మరో రూ.20 వేలు ఖర్చవుతాయని, అవి కూడా కలిపి రూ.35 వేలు ఇవ్వాలని ఫోన్‌లో డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ప్లాన్ ప్రకారం ఆదివారం జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, మరో ఉద్యోగికి ఫిర్యాదుదారుడు లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## సకాలంలో రెవెన్యూ సేవలు అందించాలి:
## ట్రెసా కొత్త కమిటీకి మంత్రి పొంగులేటి అభినందనలు

రెవెన్యూ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి అన్నారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత సత్వరంగా అందించేలా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ కి సూచించారు. సోమవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు కే గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్.రమణ్?రెడ్డి, కార్యవర్గ సభ్యులు మంత్రిని కలిశారు. వారిని మంత్రి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు మంచి సేవలందించాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ట్రెసా గౌరవాధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, కల్చరల్ సెక్రటరీ జి.దేశ్యా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బొమ్మ రాములు, బోయిని కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శులు వాణిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఏఆర్ విక్రమ్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిరణ్




కుమార్, తహశీల్దార్లు బాల్ రెడ్డి, ట్రెసా సభ్యులు జంగయ్య, ప్రియాంక, పాండు తదితరులు పాల్గొన్నారు.

## యూనైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం

దిగువ సభకు (స్టేట్ డుమా) జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్ అనుకూల యునైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం సాధించింది. చెప్పుకోదగిన ప్రతిపక్ష పార్టీలు లేకపోవడంతో పుతిన్ పార్టీ విజయం నల్లేరుమీద నడకలా మారింది. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యాలో ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. రష్యా దిగువ సభలో మొత్తం 450 సీట్లు ఉంటాయి. వీటిలోని సగం సీట్లల్లో పార్టీలు అభ్యర్థులను పోటీలోకి దింపుతాయి. మిగిలిన సగం సీట్లలో (పార్టీ లిస్టు) ప్రజలు నేరుగా పార్టీలనే ఎంచుకుంటారు. పార్టీలకు వచ్చిన ఓట్ల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. 5 శాతానికి దిగువ ఓట్లు సాధించిన పార్టీలకు ఎలాంటి సీట్ల కేటాయింపు ఉండదు. రష్యా మీడియా కథనాల ప్రకారం, ఇప్పటివరకూ 90 శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తైంది. డుమాలోని మొత్తం సీట్లలో యునైటెడ్ రష్యా పార్టీకి 355 సీట్లు లభించగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ రష్యాకు 40 సీట్లు లభించాయి. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి 25 సీట్లు, న్యూపీపుల్ పార్టీకి 20 సీట్లు దక్కాయి. ఈ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజల మద్దతు పుతిన్‌కు దక్కిందని అధికార పార్టీ ఘనంగా ప్రకటించింది.

ఇదిలా ఉంటే, తాజా విజయంతో పుతిన్ మరింత మంది రష్యన్లను సైన్యంలోకి చేర్చుకునే అవకాశం ఉందన్న భయాలు కూడా ఉన్నాయి.



పుతిన్ మాత్రం అలాంటి ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు దిగువ సభతో పాటు రష్యాలోని వివిధ ప్రాంతాలు, పుర పాలక సంస్థలు, గవర్నర్‌ల పరిధిలోని ప్రాంతాలకు ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా పోలింగ్ చివరి రోజున డ్రోన్ దాడులతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే, ఉక్రెయిన్ దాడులను తాము సమర్థవంతంగా తిప్పి కొట్టామని రష్యా రక్షణ శాఖ తెలిపింది.

## వందేమాతరంపై
## కర్ణాటక అసెంబ్లీలో మళ్లీ రగడ



**బెంగళూరు,సెప్టెంబర్,21:**వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీ, విధానసభలో సోమవారం కాసేపు రచ్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, పశ్చిమ కనుమలకు సంబంధించి కస్తూరిరంగన్ రిపోర్టుపై చర్చించడానికి కర్ణాటక ప్రభుత్వం మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోంది. సోమవారం అసెంబ్లీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందు నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అయితే, రెండు చరణాల తర్వాత కాంగ్రెస్ నేతలు పాడడం ఆపేశారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం మొత్తం చరణాలు పాడారు. కాంగ్రెస్ నాయకులు రెండు చరణాలే పాడడంతో బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తర్వాత వివిధ ప్రముఖులకు స్పీకర్ జీఎస్ పాటిల్ సంతాపం తెలిపారు. గత నెల 27న కన్నుమూసిన ఎమ్మెల్యే ఆర్‌బీ శిరియణ్ణవర్‌కు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాళి అర్పించారు. విధానసభలోనూ వందేమాతరంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

ఇక్కడ కూడా అధికార పార్టీ నేతలు వందేమాతరంలోని రెండు చరణాలే పాడగా.. ప్రతిపక్ష బీజేపీ నేతలు మొత్తం చరణాలు ఆలపించారు. అధికార పార్టీ నేతలు రెండు చరణాలే పాడడంపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలి చైర్మన్ సలీం అహ్మద్.. రాజ్యాంగ పీఠికను చదువుతుండగానే బీజేపీ నేతలు మిగతా చరణాలను పూర్తిగా పాడారు. పూర్తి గేయాన్ని ప్లే చేయనందుకు ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేశారు. కాగా.. తన అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని మొదటి రెండు చరణాలనే పాడాలని కర్ణాటక ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది.

# భక్త..ఏమిటి ఈ గోల..!డీజేలతో ఎన్నెన్నో సమస్యలు..!!

-పోలీసుల సూచనలను పాటించండి... -మీ భక్తి పర్వానికి నేను ఎంతో ఉప్పొంగిపోతున్నాను... -సంప్రదాయబద్ధంగా, ప్రశాంతంగా నిమజ్జన వేడుకలను నిర్వహించాలి... -సంప్రదాయానికి విరుద్ధంగాడీజేలు వద్దు... -నారాయణపేటలో గత ఏడాది నిమజ్జన వేడుకల్లో ఓ యువకుడి మృతి నన్ను తీవ్రంగా కలిసి వేసింది...! -నవరాత్రుల అనంతరం ప్రశాంతంగా నా తల్లి ఒడికి చేర్చాలి... -భక్తులకు గణనాథుడు విన్నపం...! -నారాయణపేట టౌన్ లో 153 వినాయక విగ్రహాలు... -ఈనెల 24న(గురువారం) నారాయణపేటలో గణనాథుల నిమజ్జనోత్సవాలు...










నారాయణపేట,(డీకే చాటింపు): భాద్రపద మాసంలో భూలోకంలో కొచ్చిన నాకు మీరు(భక్తులు)విశిష్టమైన పూజలు చేసి నా చేత ఆశీర్వాదం తీసుకున్నారు. మీరు(హిందువులు)ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా మొదటగా నన్ను పూజిస్తున్నారు.నా యొక్క ఆరాధనకు ప్రత్యేకత ఉంది. నవరాత్రులలో ప్రతినిత్యం ఉదయం,సాయంత్రం పూజలు,ధూపదీప నైవేద్యాలు,భజనలు, హరికథలు,ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి నన్ను మనసారా కొలుస్తున్నారు..!మీ భక్తికి నేను ఎంతో ఉప్పొంగిపోతున్నాను..! పలుచోట్ల నాకు ఇష్టమైన ఉండ్రాలు,పాయసం తదితర వంటకాలను నైవేద్యంగా పెడుతున్నారు.అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు.నిమజ్జనం రోజు లడ్డు వేలం పాటలు నిర్వహించి నా ప్రసాదాన్ని ఎంతో భక్తితో తీసుకుంటున్నారు.ఇక్కడి వరకు మీ పూజలు బాగానే ఉన్నాయి..!అయితే నవరాత్రుల అనంతరం నా నిమజ్జన ఊరేగింపునుకూడా ఇలాగే సంప్రదాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహించాలి. భజనలు,కోలాటాలు, చిడుతల భజనలు, సంప్రదాయ నృత్యాలు,వివిధ వేషధారణలతో ఊరేగింపు చేపడితే వేడుకకు ఆధ్యాత్మిక శోభ చేకూరుతుంది.పైగా మన సాంప్రదాయమైన వేడుకగా నిర్వహించినప్పుడు ప్రతి వ్యక్తిలో భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.తద్వారా ముందు తరాలకు ఇది ఒక ఆదర్శవంతమైన వేడుకగా నిలుస్తుంది.ఈ ఊరేగింపును రోడ్డుపై క్రమశిక్షణతో ఒకవైపు నిర్వహిస్తూ వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం వల్ల అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలుగుతాయి. అసాంఘిక రీతిలో ఊరేగింపులు నిర్వహించడంతో సంఘ విద్రోహ శక్తులకు అవకాశం కల్పించినట్లవుతుంది. నారాయణపేట టౌన్లో ఈ సారి153 వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు.ఆ విగ్రహాలకు స్థానిక పోలీసులు జియో ట్యాగ్ చేశారు.ఈ నేపథ్యంలో పోలీసులు విశ్వహిందూ పరిషత్,వివిధ హిందూ సంఘాలు,గణేశ్ ఉత్సవాల నిర్వాహకులతో ఈ మేరకే ప్రత్యేక సమావేశాలను నిర్వహించి అన్ని మండపాలకు పలు సూచనలు జారీ చేశారు.సంప్రదాయానికి విరుద్ధంగా డీజేలను ఏర్పాటు చేసి అధిక శబ్దం మధ్య నా నిమజ్జనం ఉత్సవాలను మీరు నిర్వహిస్తున్నారు. నిమజ్జన ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన వారిలో ముఖ్యంగా చిన్నపిల్లలు,వయసు పై బడిన వారు అధిక శబ్దానికి ఎన్నో సమస్యలకు గురవుతున్నారు.గత ఏడాది నారాయణపేటలో నిమజన వేడుకల్లో ఒక యువకుడు డాన్స్ చేస్తూ కింద పడిపోయారు.వెంటనే పలువురు ఆ యువకుని ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోయింది. నారాయణపేట ఎస్సై ఎ. వెంకటేశ్వర్లు ఆ యువకుని ప్రాణాలను నిలబెట్టేందుకు శత విధాలుగా ప్రయత్నించిన ఫలితం లేకపోయింది.ఈ సంఘటన నన్ను ఎంతో కలిసివేసింది.అలాగే ఈసారి కూడా పలు ప్రాంతాల్లో డీజే శబ్దాలకు పలువురు గుండెపోటుతో మృతి చెందుతున్నట్లు అక్కడక్కడ వార్తలు వినవస్తున్నాయి. అందరికీ ఇబ్బంది కలిగించే డీజేలకు స్వస్తి పలికి సంప్రదాయ రీతిలో నిమజన వేడుకలను నిర్వహిస్తే బాగుంటుంది.అందుకు నేను ఎంతో సంతోషిస్తా..!నేను భూలోకానికి వచ్చి మీ చేత విశిష్ట పూజలు అందుకొని తిరిగి వెళుతున్నా..!ఈ సమయంలో మీరు నన్ను డీజేల ద్వారా ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదు. డీజేలను పెట్టవద్దని ఈమెరకే నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ సూచించడంతో నారాయణపేట పోలీసులు డీజేల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయడం, బైండోవర్ చేసినట్లు నాకు సమాచారం ఉంది.ఈనెల 24న(గురువారం) నారాయణపేటలో నిమజ్జనం సందర్భంగా మీరు(భక్తులు) పోలీసులకు సహకరించి డీజేలు లేకుండా ఘనంగా నిమజ్జనం ఉత్సవాలను సంప్రదాయ రీతిలో నిర్వహిస్తే నేను ఎంతో సంతోషిస్తా..! ఇదివరకు డీజేలలో రెండు బేస్,నాలుగు టాప్ లను పెట్టేవారు.తద్వారా అధిక శబ్దం వచ్చేది.ఈసారి ఒకటి బేస్,ఒకటి టాప్ మాత్రమే ఏర్పాటు చేసుకొని నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలని పోలీసులు సూచించినట్లు తెలుస్తుంది.వారి సూచనలను మీరు విధిగా పాటించాలి.!దాంతో శబ్దం నియంత్రణలో ఉంటుంది. ఇతరులకు ఇబ్బందులు కలగబోదు.ప్రధానంగా డీజేల గోలతో మన సంప్రదాయం కనుమరుగవుతుంది.అయ్యో బాబోయ్..ఏమిటి ఈ గోల..!డీజేలకు స్వస్తి పలికిచిడుతల భజనలు, చెక్కభజనలు,కోలాహటం, సంప్రదాయ నృత్యం,భక్తి, భజన పాటలతో పురవీధుల గుండా నన్ను నిమజ్జనానికి తరలిస్తే నేను ఎంతో సంతోషిస్తా..!భక్తి,సంప్రదాయం ,క్రమశిక్షణకు ప్రాధాన్యమిస్తూ నన్ను ప్రశాంతంగా నా తల్లి ఒడికి చేర్చాలని విజ్ఞప్తి..!

ఇట్లు
మీ గణనాథుడు

## ఘనంగా కర్మన్ఘట్ ధ్యాన ఆంజనేయ స్వామి ఆలయ మాజీ ధర్మకర్త

### ‘బండారి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్ సెప్టెంబర్ 21 (డీకే చాటింపు)యువత గుండె చప్పుడు, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న డైనమిక్ లీడర్, కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ మాజీ ధర్మకర్త బండారి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ నేతాజీ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం బండారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 21వ తేదీన ఆయన పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రతి వాడ, ప్రతి గల్లీ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు డివిజన్ నలుమూలల పండుగ శోభను అద్దాయి. రాజకీయాల్లోకి వచ్చిన అనతికాలంలోనే తనదైన సేవా దృక్పథంతో, కలుపుగోలుతనంతో బండారి శ్రీనివాస్ రెడ్డి ఎనలేని క్రేజ్ సంపాదించుకున్నారు. ఉదయం నుంచే బండారి శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఆయనను కలిసి బొకేలు అందజేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాది మంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..” ఈ రోజు నా పుట్టినరోజు వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రావడం ఆ విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు మరియు ఈ సందర్భంగా



మీరు చూపిస్తున్న ప్రేమ, నాపై కురిపించిన ఆశీస్సులు చూస్తుంటే నా జన్మ ధన్యమైందనిపిస్తోంది. ఈ రోజు నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

నా తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటాను. మీ దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే నాపై ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.ఈ మహా వేడుకలో పలువురు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పార్టీ ముఖ్య నాయకులు, , స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వేలాది మంది అభిమానులు మరియు కార్యకర్తలు హాజరై బండారు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణ అభినందనీయం:రూరల్ సీఐ హనుక్...




బెల్లంపల్లి (డీకే చాటింపు )పట్టణంలో ఆదివారం ఉదయం తిలక్ గ్రౌండ్ లో తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను రూరల్ సీఐ హనుక్, విశ్రాంత అదనపు ఎస్పీ పుల్లాల రవికుమార్, 1టౌన్ ఎస్సై రామకృష్ణ లు, జెండా ఊపి ,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన వారు యువకుల వలె అన్ని ఆటల పోటిల్లో పాల్గొనడం అభినందనీయం అని అన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి రోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు.స్పీడు వాక్, రన్నింగ్, షాట్ పుట్, టాగ్ అఫ్ వార్, తదితర పోటీలు నిర్వహించారు.అనంతరం బహుమతులు ను అందచేశారు. సీనియర్ క్రీడా కారులు యాదండ్ల నర్సయ్య, తోట పోచన్న, మాదాసి గోపాల్, గోవర్ధన్ లను ఘనంగా సన్మానించారు. ఆటల పోటీలకు క్రీడల పిడిలు రాజ్ మహమ్మద్, బండి రవి, చంద్ పాషా, లు సహకారం అందించారు. వారిని ఘనంగా సన్మానించి,ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రంగ రామన్న, ప్రధాన కార్యదర్శి కంటే వాడ నగేష్, కోశాధికారి కజ్జం రమేష్, సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## బాలికల సంక్షేమమే మోదీ లక్ష్యం.....


### బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీకృష్ణ దేవరాయలు

బెల్లంపల్లి (డీకే చాటింపు )దేశంలోని బాలికల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వమని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవిత,బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్ గౌడ్, సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ మండల కార్యదర్శి గాదె రాజేశం మండల



నాయకులు ఆవుల చందు,కామేర మహేష్, ఉపాధ్యాయురాలు సుమన చైతన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహామాయా బండారం బహిర్గతం




**ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం, గృహిణిపై వేధింపులు**
**వాట్సాప్‌లో ఫోటోలు, మెసేజ్లు**
**ఎఫ్ఐఆర్ ఉన్నా చర్యలు లేవు**
**పోలీస్ పరిచయాలు ఉన్నాయంటూ రివర్స్ లో బెదిరింపులు**
**బాధితురాలికి అండగా యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్**

కొత్తగూడెం/ హైదరాబాద్ :హైదరాబాద్ లో నివాసం ఉంటున్న గోపి కృష్ణ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందడమే కాకుండా, ఓ గృహిణిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తి ఇంజనీరింగ్‌లో అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇంకొంత మందికి ఇలానే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బాధిత గృహిణితో పరిచయం పెంచుకుని, తరువాత ఆమెను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఇంటికి వచ్చి ఆమె భర్త లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపిస్తూ, మెసేజ్లు చేస్తూ వేధింపులు కొనసాగించాడని, ఇంతటితో ఆగకుండా బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులకు మహిళకు సంబందించిన మార్ఫింగ్ ఫోటోలు, మార్పులు చేసిన మెసేజ్లు పంపిస్తూ పరువు నష్టం కలిగించగా బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నంబర్ 339/2026తేదీ 09-04-2026 నమోదు అయింది. అయినప్పటికీ ఇప్పటివరకు గోపి కృష్ణ పై ఎలాంటి విచారణ జరగకపోవడమే కాకుండా, చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గోపి కృష్ణ తనకు పోలీస్ వ్యవస్థలో పరిచయాలు ఉన్నాయని చెప్పి, “ఎవరూ ఏం చేయలేరు” అంటూ బాధితురాలిని బెదిరిస్తున్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ ప్రతినిధి పి.బేబీ, ఫేక్ సర్టిఫికెట్ల ర్యాకెట్‌ను పూర్తిగా వెలికితీసి, గోపి కృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అలాగే బాధిత గృహిణికి తక్షణ న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరారు.

## పాలకుర్తిలో ఘనంగా మహా అన్నదానం భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు

జనగామ/పాలకుర్తి సెప్టెంబర్ 21 డీకే చాటింపు జిల్లా ప్రతినిధిజనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా పంచగుల్ల ముందు ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారంనిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. వినాయక కమిటీ అధ్యక్షులు,సభ్యులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.వినాయక మండపం వద్ద భక్తులతో సందడి నెలకొంది. భక్తి, సేవా భావంతో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక కమిటీ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ.. వినాయక



ఉత్సవాల సందర్భంగా భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో మహా అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం, సెప్టెంబర్,22, 2026

# పదేళ్లలో 61 యుద్ధాలు... ముగింపు ఎప్పుడు..?

భారత ప్రధాని నరేంద్రమోదీ నాలుగేళ్ల క్రితం రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఒక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులతో మాట్లాడి ఇది యుద్ధాల యుగం కాదని తెలిపారు. మోదీ ఈ మాట అన్నప్పటికీ ఆయన అంచనా తప్పింది. 2016 నుంచి 2026 మార్చి వరకు చూసినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు జరిగాయి. అంతర్జాతీయంగా యుద్ధాలను అధ్యయనం చేసే సంస్థ 78 దేశాలు పదేళ్లలో యుద్ధాలు చేశాయి. ఈ 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయి. ఇందులో ప్రభుత్వాలు ఉన్నాయి. ఉగ్రవాద సంస్థలు ఉన్నాయి. స్వతంత్రం కోసం పోరాడే సంస్థల ఉన్నాయి. 2016?2026లో 61 యుద్ధాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వాలు, ఉగ్రవాద గుండాలు, విముక్తి సంస్థలు పాల్గొన్నాయి. యూరప్‌లో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం మ్యాపులు మార్చింది. యూరప్‌లో ఉద్రిక్తత కొనసాగుతోంది. మాజీ రష్యా ప్రాంతం అజర్‌బైజాన్, ఉక్రెయిన్‌లో, గల్ఫ్‌లో 1948 నుంచి అనేక దేశాలు యుద్ధాల్లో ఉన్నాయి. ఆఫ్రికాలో, ఆసియాలో యుద్ధాలు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల యుద్ధాలు, అంతర్గత తిరుగుబాట్లు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం 2022, ఫిబ్రవరిలో మొదలైంది. 1948లో ముగిసిన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అతిపెద్ద యుద్ధం ఇదే. మ్యాపును మార్చే యుద్ధంగా చెప్పవచ్చు. 1990?91లో సోవియన్ యూనియన్ పతనం అయిన తర్వాత యూరప్ జాగ్రఫీ మారింది. ఇప్పుడు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఆర్థిక నష్టం, జన నష్టం, సంపద నష్టం విపరీతంగా జరిగింది. ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగడమే ఇందుకు కారణం. ఇజ్రాయెల్ 2023 అక్టోబర్‌లో హమాస్‌కు చెందిన ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి అనేక మందిని ఊచకోత కోశారు. దీంతో ఇజ్రాయెల్ గాజాపై దాడిచేసింది. ఇది రెండేళ్లు కొనసాగింది. ఆ తర్వాత లెబనాన్, హెజ్‌బొల్లాపై దాడి చేసింది. ఉగ్రవాద నాయకులను హతమార్చింది. ఇరాన్‌పైన కూడా 2025లో 12 రోజులు దాడి చేసింది. ఇదంతా గల్ఫ్‌లో ఉద్రిక్తలను తెలియజేస్తుంది. ఇక హూతీ రెబల్స్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా, అనుకూలంగా యూఏఈ కొట్టుకుంటున్నాయి. 2016 నుండి 2026 మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.: రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–హమాస్ సంఘర్షణలు ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నాటో దేశాలకు విస్తరించి, అణ్వస్త్ర దాడులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ చైనా (డోక్లాం, గల్వాన్) వంటి సరిహద్దు ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ ఆయుధాలతో పాటు, సైబర్ దాడులు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు (ఖతీనీజూజీణజీనిటజీ) కూడా ఈ యుగంలో భాగమయ్యాయిఇక సిరియా అంతర్యుద్ధం మొదట్లో తర్వాత టర్కీ సహకారంతో యుద్ధం చేస్తోంది. అమెరికా టర్కీ అనుకూల సున్నీ ప్రభుత్వం ఏర్పడేలా చేసింది. ఇజ్రాయెల్ దక్షణ సిరియాపై దాడి చేసింది. ఇక భారత్‌లో 2017లో డోక్లాం, 2020లో గల్వాన్ సంఘటన జరిగాయి. ఇవి పెద్ద యుద్ధాలు కాకపోయినా ఏళ్లపాటు సైన్యం మోహరించాల్సి వచ్చింది. 2025లో ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. పాకిస్తాన్ శరణు వేడుకోవడంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను హోల్డ్‌లో పెట్టింది. 2025లో ఆఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్‌కు యుద్ధం జరిగింది. ఈ ఏడాది కూడా యుద్ధం కొనసాగుతోంది. ఆఫ్రికాలోనూ సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, ఇథియోపియా, కాంగోలోనూ యుద్ధాలు జరుగుతున్నాయి. నార్త్ కొరియా, సౌత్ కొరియా, కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య యుద్ధాలు సాధారణం అయ్యాయి. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య యుద్ధం జరిగింది. యుద్ధ రంగంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడే సైనికులు తీవ్రమైన శారీరిక, మానసిక అనుభవాలను ఎదుర్కొం టారు. మరణించిన వారి జీవితం అంతటితో సమసిపోయినా వారి కుటుంబాలకు అది చిరకాల బాధాకారణమౌతుంది. గాయపడినవారు మానసికంగాను, శారీరికంగాను, ఒకోమారు జీవితాంతం, అనేక వైకల్యాలతో బ్రతుకు గడపవలసి వస్తుందిజన నష్టంతో పాటు ఆస్తి నష్టం, ఆర్థిక వ్యవస్థ గందరగోళం, మానసిక వత్తిడులు సామాన్య జనానీకంపై ప్రగాఢమైన ప్రభావం కలిగి ఉంటాయి.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

## షావల్ యంత్రాన్ని ప్రారంభించిన జీఎం. రాధాకృష్ణ



క్యాతన్ పల్లి (డీకే చాటింపు):మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఆర్కేపీ ఓసీపీ)లో రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా సమకూర్చుకున్న 'షావల్' యంత్రాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకమైన రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనిని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రారంభించబోతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందస్తు సన్నాహకాల్లో భాగంగా డంప్‌యార్డ్ తో పాటు, ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అవసరమైన భూమిని సమన్వయం చేసే పనుల కోసం ఈ షావల్ యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ కాస్ట్ (ఓసీ) బొగ్గు గనుల నిర్వహణలో షావల్ యంత్రాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. బొగ్గు వెలికితీసే ముందు దానిపై ఉన్న భారీ మట్టి, రాతి పొరలను (ఓవర్‌బర్డెన్ – ఓబి) తొలగించడంలో, తవ్విన మట్టిని మరియు బొగ్గును భారీ డంపర్లలోకి త్వరితగతిన లోడ్ చేయడంలో ఈ షావల్ ఎంతగానో తోడ్పడుతుంది. ప్రాజెక్ట్ పనులు వేగవంతం కావడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుం దని జీఎం వివరించారు. ?ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, కేకే ఓసీపీ మరియు ఆర్.కె.పి. ఓసీపీ మేనేజర్ రామరాజు, డిప్యూటీ జీఎం (స్టోర్స్) రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్‌షాప్) సంపత్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సిహెచ్‌పి) చంద్రమౌళి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ మరియు ఆర్కేపీ ఓసీపీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూజితా ఎన్క్లేవు లడ్డు వేలం లో 7లక్షలకు దక్కించుకున్న భక్తుడు





నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్20 (డీకే చాటింపు):పూజితా ఎన్క్లేవు లో ఆదివారం నిర్వహించిన పవిత్రమైన శ్రీ గణేశ స్వామివారి లడ్డూ వేలంపాటలో లడ్డూను కాలనీ కి చెందిన వీరన్న చౌదరి దక్కించుకున్నారు. శ్రీ విఘ్నేశ్వర స్వామివారి అనుగ్రహంతో వేరన్నా చౌదరి గారికి, వారి కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సౌభాగ్యాలు కలగాలని కమిటీ సభ్యులు కోరారు. సిలికాన్ టవర్స్ లో వినాయక లడ్డు వేలం గత ఆరు రోజులుగా వినాయక ఉత్సవాల్లో భాగంగా శనివారం నిమజ్జనం కార్యక్రమం సిలికాన్ టవర్స్ లో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గణేశ మండపాన్ని వివిధ రకాల అలంకరణలు, విభిన్న రంగులు, ఆకట్టుకునే ఆకృతులతో ఎంతో అద్భుతంగా చేశారు. కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం నిర్వహించగా 580000/- కు బాలకృష్ణదక్కించుకున్నారు. ఇదే మండపంలో ఏర్పాటు చేసిన బాలల లడ్డు ను వేలం వేయగా చిన్నారి అమృత 7550/- కి వేలంలో దక్కించుకున్నారు.

## నిజామాబాద్ నగరంలో వినాయక నిమజ్జనం మార్గాలు:పోలీస్ కమిషనర్ సూచన



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్21 (డీకే చాటింపు): నిజామాబాద్ నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సంధర్భంగా 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు ఈ దిగువ మార్గాలలో వెళ్లాలని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య సూచించారు. జాన్కంపేట నందు బ్రాడ్ గేజ్ రైలు హై టెన్షన్ రైల్వే లైన్ గలదు , కావున ఆ రూటు నందు 8 ఫీటుల కంటె ఎక్కువ ఎత్తు గల వాహనాలు వెళ్ళడం నిషేదించడం జరిగిందన్నారు. గణేష్ విగ్రహం 8 ఫీట్ లోపు గల విగ్రహాలను పాత రూటు ప్రకారంగా అనగా నెహ్రూపార్కు , అర్సాపల్లి , జాన్కంపేట్ , నవిపేట్ మీదుగా బాసర కు వెళ్ల వచ్చని తెలిపారు.

8 ఫీట్ల పై ఎత్తు వినాయకుల రూట్ మార్పు

గణేష్ విగ్రహం 8 ఫీట్ల కంటె ఎత్తుగల విగ్రహాలను రూటు మరల్చడం జరిగింది. గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా గమనించగలరు. ఇట్టి రూటు పూర్తిగా పాత నిజామాబాద్ ఏరియా వారు గాజుల పేట , శివాజీ నగర్, గోల్ హన్మాన్ , అంగడి బజార్, ఎల్లమ్మ గుట్ట , పూలాంగ్ , రాజారాజేంద్ర చౌరస్తా చుట్టు ప్రాంతాలు , సాయినగర్ , గాయిత్రి నగర్ , కోటగల్లి, హౌసింగ్ బోర్డు , బోర్గామ్ , న్యాల్కల్ , నాగారాం మొదలగు కాలనీల వారు పూలాంగ్ – ఎన్.టి.ఆర్ చౌరస్తా – రైల్వే స్టేషన్ – బస్ స్టేషన్ – రైల్వే ఓవర్ బ్రిడ్జి – శివాజీ చౌక్ – దుబ్బా – జి.జి కాలేజీ చౌరస్తా – బైపాస్ రోడ్డు – ఖూ చౌరస్తా – ముబారక్ నగర్ – మాణిక్ బండార్ – దాస్ నగర్ – మాక్లూర్ – నందిపేట్ మీదుగా ఉమ్మెడ గ్రామ సరిహద్దులో గల గోదావరి బ్రిడ్జికి వెల్లవలెనని తెలిపారు. లేదా నవిపేట్ – బాసర గోదావరి బ్రిడ్జికి వెళ్ళ వచన్నారు. శోభాయాత్ర , నిమజ్జనం ఆలస్యం లేకుండా , ప్రశాంతంగా విజయవంతంగా , ఆహ్లాద కరమైన భక్తి వాతావరణంలో జరగటానికి అన్ని గణేష్ మండలి నిర్వహకులు , భక్తులు , ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనం నేపథ్యంలో వైన్స్ షాపులు బందు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలందరికీ తెలియ జేయునది సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారంగా ఏమనగా గణేష్ నిమజ్జనం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో గల కల్లు దుకాణాలు , కల్లు డిపోలు , ఐ.ఎమ్.ఎల్ షాప్స్ / 2-బి బార్స్ / క్లబ్బులు / టిడి-1 మరియు టి.యస్.బి.సి.ఎల్ మొదలగునవి 22-9-2026 ఉదయం 6 గంటల నుండి 23-9-2026 ఉదయం 6 గంటల వరకు మూసి ఉంచబడినని పోలీసు కమిషనర్ వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా సిద్ది బుద్ధి గణపతి కళ్యాణ మహోత్సవం రాక్ టౌన్‌లో ఘనంగా 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు



ఎల్బీనగర్,( డీకే చాటింపు) గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాక్ టౌన్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి హోమం, సిద్ది బుద్ధి గణపతి కళ్యాణం వేలాదిమంది భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాక్ టౌన్ కమిటీ సభ్యులు మణిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, రాంచంద్రా రెడ్డి, సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, మధుసూదన్ రెడ్డి, లింగా రెడ్డి, ప్రభు, మాజీ అధ్యక్షులు రం రెడ్డి, మాధవ రెడ్డి, అలాగే కాలనీ సభ్యులు కొండల్ రెడ్డి, సీతారామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జగన్ మోహన్,నరేష్ కుమార్, వెంకట్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాక్ టౌన్ కాలనీ సభ్యులు, మహిళలు, పిల్లలు, పరిసర కాలనీలకు చెందిన భక్తులు, ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సుమారు 2,000 మంది భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన శ్రీ బైరెడ్డి కోటి రెడ్డి గారు మరియు గోటేటి కుటుంబరావు గారికి రాక్ టౌన్ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి గారు మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు



(డికే చాటింపు,బాచుపల్లి):బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్ లలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు భక్తీ, శ్రద్దలతో ఘనంగా పూజలు నిర్వహించారు. పెద్దలకు,పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బండారి లేఔట్ రోడ్ నంబర్ 4ఏ లోని అక్షయ క్యాస్టల్ అపార్ట్మెంట్ లో మొదటి సారిగా గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లడ్డు వేలం పాటలో హన్మంత్ రావు 12,500 దక్కించుకున్నారు. శాంతి,భద్రతలలో భాగంగా స్థానిక పోలీస్ అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించిన అంజనీపుత్ర



క్యాతనపల్లి(డీకే చాటింపు): మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి – రాజా రమేష్ దంపతులను సోమవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లాలో అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి యాజమాన్యం ఆహ్వాన మేరకు చైర్ పర్సన్ దంపతులు దర్శించుకున్నారు. గణనాధుడిని భక్తి శ్రద్ధలతో పూజించి ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాధుడిని పూజించాలని తెలియజేశారు. నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ అంజనిపుత్ర యాజమాన్యం ఆహ్వానించడం చాలా సంతోషకరమని ఆ గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై మరియు యాజమాన్యంపై ఉండాలని తెలిపారు. అంజని పుత్ర సంస్థ ప్రజల మనసులో ఎల్లప్పుడూ నిలిచిపోతారని సంస్థ సేవలు ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం శ్రీధర్, పిల్లి రవి మరియు సభ్యులు పాల్గొన్నారు.

## మాధవ నగర్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు




ఎల్బీనగర్ సెప్టెంబర్ 21 (డీకే చాటింపు) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వా రోజు పూజా కార్యక్రమంలో పొనుగోటి రామ్మోహన్రావు రాధిక మరియు బి సాయి రెడ్డి మధులస దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ యొక్క పూజా కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ముత్యాలు, మహిళా సోదరీమణులు జ్యోతి రెడ్డి నిర్మల రెడ్డి అనిత రెడ్డి రాధిక రావు శోభ సుశీల చల్ల స్వప్న అమల ముదిరాజ్ మునుగోటి రామ్మోహన్రావు నర్సిరెడ్డి బి ఏ ప్రకాష్ రెడ్డి శ్రీకాంత్ గుప్తామొదలగువారు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## గణనాధుని దర్శించుకొన్న తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

మహేశ్వరం,( డీకే చాటింపు ) ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లోని నాగార్జున హిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొన్న గణనాధుని దర్శించుకొన్న తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అనంతరం అన్న దాన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈకార్యక్రమంలో అసోసియేషన్, అధ్యక్షులు. బసవేశ్వరయ్య ,జనరల్ సెక్రటరీ సురేష్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు , సెక్రటరీ దిలీప్ రెడ్డి జాయింట్ సెక్రటరీ సత్యం , ట్రేజారర్ రాము , ల తోపాటు మెంబర్స్, మాజీ అధ్యక్షులు గణేష్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తల వంచక శ్రమించు!



జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులేనా? విజయానికి ఇవే కొలమానాలా? గొప్పగొప్ప వాళ్లంతా పెద్దపెద్ద చదువులు చదివినవారేనా? పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లేనా? ఆత్మహత్యలే శరణ్యమా? ...కానేకాదు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. చదువంటే విజ్ఞానం. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పే జ్ఞాననేత్రం. అయితే, నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం మానవీయతకు విరుద్ధం. 'పిల్లల ఆలోచనలను బంధించకండి, అవి వికసించాలి' అంటారు టాగూర్. కానీ మనం పిల్లల వికాసాన్ని అడ్డుకుంటున్నాం. మానసిక ఒత్తిడిని పెంచుతున్నాం. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాలను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.

తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదిమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ఒక్కరోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు మనం చూస్తూనే వున్నాం. రోటి దెబ్బ, రోకటి దెబ్బ అన్నట్లుగా మారింది విద్యార్థుల పరిస్థితి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాల ప్రతిబింబం.

సుప్రీంకోర్టు సైతం 'ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం' అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థైర్యాన్నివ్వడం ముఖ్యం.

'గుండెల్లో మంట వుంది/ అది నిన్ను దహించేది కాదు/ నీ గమ్యాన్ని వెలిగించేది కావాలి' అంటారో కవి.

చిన్నా... మార్కులు, ర్యాంకుల కోసమే నువ్వు పుట్టలేదు. ఫెయిలైతే మళ్లీ చదువు... మళ్లీ చదువు. అసలు చదువే ఇష్టం లేకపోతే... నీకు అభిరుచి వున్న మరో రంగంలో నీ సత్తా చాటు. ఎవరో ఏదో అంటారనో, అనుకుంటారనో నిన్ను నీవు శిక్షించుకోకు. జీవితమంటేనే పోరాటం. పోరాడు... విజయం సాధించు. అంతేగాని ఓటమి నిన్ను పలకరించిందని నిరాశ చెందకు. "ఫెయిల్' అంటే- నేర్చుకోవడంలో మొదటి ప్రయత్నం' అంటారు అబ్దుల్ కలాం. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. మందబుద్ధి గల విద్యార్థిగా ముద్రపడిన ఐన్‌స్టీన్ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగాడు. చదువులో రాణించలేకపోయిన కమల్‌హాసన్... నటనలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రపంచ గుర్తింపు పొందాడు. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ధీరూబారు అంబానీ 16 ఏళ్ల వయసులోనే క్లర్క్‌గా జీవితం ప్రారంభించాడు. వీరే కాదు, స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్, అబ్రహాం లింకన్, వాల్ట్ డిస్నీ వంటి ఏ ఒక్కరి జీవితమూ ఉన్నత చదువులతో ప్రారంభం కాలేదు. వీరంతా తమకు నచ్చిన, అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలించితే... భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే.



## 72 ఏళ్ల వయసులో పతకాలు

ఉద్యోగ విరమణ తరువాత చాలామంది ప్రశాంతమైన జీవితం గడుపుతారు. కొందరు మాత్రమే ప్రత్యేకంగా జీవిస్తారు. తమ కలలని, అభిరుచులని విరామ సమయంలో మరింతగా సాధన చేస్తారు. అలాంటి వారిలో ఒకరే కర్నాటకకి చెందిన బి.మంజమ్మ. విశ్రాంత ఉద్యోగి అయిన మంజమ్మ 72 ఏళ్ల వయసులో అథ్లెట్‌గా రాణిస్తూ పతకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇటీవల చెన్నైలో జరిగిన 23వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. మంజమ్మ క్రీడా ప్రయాణం 7 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఈ తక్కువ సమయంలోనే ఆమె 110 పతకాలు సాధించారు. జిల్లా ఆరోగ్య అధికారి కేంద్రంలో 'లేడీ హెల్త్ విజిటర్ (ఎల్‌హెచ్‌వి)'గా, ఇన్‌చార్జ్ నర్సింగ్ ఆఫీసర్‌గా 2013లో 36 ఏళ్ల ఉద్యోగ జీవితం నుండి ఆమె రిటైర్డ్ అయ్యారు. ఆ సంవత్సరమే భర్త మరణించడంతో మంజమ్మని తీవ్ర నిరాశనిస్పృహలు చుట్టుముట్టాయి. ఆ బాధ నుండి తనని తాను విముక్తి చేసుకోవాలనుకుని జాగింగ్ చేయడం ప్రారంభించారు.

## సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, ˜
ఎట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోం ది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం.

# క్యాబ్‌లా కిసాన్ డ్రోన్ బుకింగ్!

- **అందుబాటులోకి ప్రత్యేక యాప్**
- **వ్యవసాయ కార్యకలాపాలకు ఛార్జీలు వసూలు**
- **ఆర్‌ఎస్‌కె సిబ్బందికి టార్గెట్లు**
- **స్వర్ణాంధ్ర విజన్ 2047 పాలసీ నిర్దేశంలో..**

అమరావతి : ఎక్కడికైనా వెళ్లాలంటే ఓలా, ఉబర్, ర్యాపిడో ఇత్యాది కంపెనీల యాప్‌లలో క్యాబ్, ఆటో, బైక్, ఇతర వాహనాలను బుక్ చేసుకోవడం తెలిసిందే. ప్రయాణ లొకేషన్లు, సమయం, దూరం, అందుకు చేసే ఛార్జి, చెల్లింపులు అన్నీ ఆన్‌లైన్‌లో సాగుతాయి. ఈ తరహాలోనే డిజిటల్ ప్లాట్‌ఫాంపై రైతులకు డ్రోన్ సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అమల్లో పెట్టింది. కిసాన్ డ్రోన్ యాప్, లేదంటే ఫార్మర్ యాప్ అని పిలుస్తున్నారు. ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ (ఎపిడిసి) సంధానకర్తగా ఈ యాప్ నడుస్తుంది. డ్రోన్ సేవలు అందించే ప్రైవేటు కంపెనీలు ఈ యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకుంటాయి. ఎపిడిసి ఈ కంపెనీల అర్హతలు నిర్ణయించి యాప్‌లో చేరుస్తుంది. సదరు కంపెనీలు తాము అందించే సర్వీసుల వివరాలను, యూజర్ ఛార్జీలను యాప్‌లో వెల్లడిస్తాయి. ఫలాన సేవకు, ఫలాన విస్తీర్ణానికి, ఫలాన సమయానికి, ఇంత ఛార్జి అని పేర్కొంటాయి. ఎరువులు, క్రిమిసంహారక మందుల పిచికారీ, విత్తనాలు నాటడం, పంట పర్యవేక్షణ, పొలాల మ్యాపింగ్, పంట ఆరోగ్య అంచనా తదితర వ్యవసాయ కార్యకలాపాల సమాచారం కంపెనీల వారీగా యాప్‌లో నిక్షిప్తమవుతాయి. డ్రోన్ సర్వీసులు అవసరమైన రైతులు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని తమకు నచ్చిన కంపెనీ నుంచి తమకు అవసరమైన సర్వీసుల కోసం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. రైతులు కోరిన సేవ అందించేందుకు సమ్మతిస్తే కంపెనీలు ఏ రోజు ఎన్ని గంటలకు డ్రోన్ పొలం వద్దకు చేరుకుంటుందో యాప్‌లో తెలియజేస్తాయి. ఆ ప్రకారం రైతుకు డ్రోన్ సర్వీసులు అందించి యూజర్ ఛార్జీలు వసూలు చేస్తాయి.

సంధాన కర్త ఎపిడిసి: ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 2018లోనే నెలకొల్పారు. కార్పొరేషన్‌లో వివిధ ప్రభుత్వ విభాగాలు షేర్ హోల్డర్స్, స్టేక్ హోల్డర్స్‌గా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం 'వికసిత భారత్ 2047'కు కొనసాగింపుగాటిడిపి కూటమి ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ప్రణాళికను రూపొందించింది. సదరు విజన్ లక్ష్యంగా వచ్చే ఐదేళ్లకు డ్రోన్ పాలసీని ప్రకటించింది. డ్రోన్ సేవలను విస్తారంగా వివిధ తరగతుల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎపిడిసి ప్రణాళికలు వేస్తోంది. తొలి దశలో రైతులను ఎంచుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు డ్రోన్ల సరఫరాతోపాటు సేవలనూ అందించేందుకు సంధాన కర్తగా వ్యవహరిస్తోంది. సబ్సిడీపై డ్రోన్లు పొందిన రైతు గ్రూపులతోపాటు డ్రోన్ సేవలందించే ప్రైవేట్ కంపెనీలను సైతం యూజర్ ఛార్జీలపై రైతులకు డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు యాప్‌ను తీసుకొచ్చింది.

పక్కా బిజినెస్ ఫార్ములా: ప్రైవేట్ కంపెనీలకు కస్టమర్లను గుర్తించి వారి వ్యాపారాభివృద్ధికి వ్యవసాయశాఖతో ప్రభుత్వం



పనిచేయిస్తోంది. కమిషనర్, ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని అదే పనిగా వీడియో, ఆడియో కాన్ఫరెన్స్‌లలో ఉబరైజేషన్ (ఆన్‌లైన్‌లో డ్రోన్ సేవలు)కు సిద్ధం చేస్తున్నాయి. మానవ శ్రమ కొరత సమస్య పరిష్కారం, కచ్చితత్వం, జవాబుదారీతనం, సాంకేతిక పరిజ్ఞానం, త్వరితగతిన పని.. పేరిట రైతులను ఆకర్షించమం టున్నారు. ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కె) సిబ్బంది తమ పరిధిలోని రైతులందరితో వారి మొబైల్ ఫోన్లలో డ్రోన్ సేవల యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించాలని నిర్దేశించారు. రోజుకు ఇంతమంది రైతులతో యాప్ ఇన్‌స్టాల్ చేయాలంటూ రోజువారీగా టార్గెట్లు విధించినట్లు సమాచారం. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటే తప్పనిసరిగా స్మార్ట్ ఫోన్ ఉండాలి. యాప్ ఇన్‌స్టాలేషన్, బ్రౌజింగ్‌నకు నెట్ డేటా కావాలి. సెల్ కంపెనీల ద్వారా డేటా రీఛార్జి చేయించుకోవాలి. అందుకు రైతులు తమ జేబులో నుంచి కొంత అనివార్యంగా పెట్టుకోవాలి.

# కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ

శ్రీకాకుళం, : శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ ప్రక్రియ మొదలైంది. నిపుణుల నియామకాలు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యింది. విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలతో ప్రత్యేకంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఉద్దాన ప్రాంత వాసుల నుంచి వ్యాధుల రాకకు కారణాలపై రక్త నమూనాలను సేకరిస్తున్నారు.కిడ్నీ వ్యాధుల బారినపడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించేలా మూత్ర నమూనాల పరీక్షలో 'బయో మార్కర్స్' విధానాన్ని ఈ సారి కొత్తగా అమలు చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ద్వారా స్థానికుల నుంచి సమాధానాలు రాబడుతున్నారు. ఇప్పటివరకు ఉద్దాన ప్రాంతంలో తీసుకున్న చర్యలగురించి పరిశోధన బృందసభ్యులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించారు.ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్నందున వాటి మూలాలు కనుగొనేందుకు గతేడాది నవంబరులో ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్-డిపార్టుమెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్ విభాగం) మూడేళ్ల కాలపరిమితితో ప్రత్యేకంగా రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ మేరకు ఐసిఎంఆర్ సానుకూలంగా స్పందించింది. సీనియర్ నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ తాతపూడి రవిరాజు మెంటార్‌గా అంధ్ర వైద్య కళాశాల నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేట రగా పరిశోధన ప్రారంభమైంది. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేకంగా ఏర్పడిన బృందం ఉద్దాన ప్రాంత స్థానికులను కలుసుకుం టోంది. ఇప్పటివరకు సుమారు 1,500 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలను సేకరించింది. వీటిని పలాసలోని కిడ్నీ రీసెర్చ్ కేంద్రం లో తొలుత భద్రపరిచి, ఆ తర్వాత తగిన జాగ్రత్తలతో కేజీహెచ్ లో ఉన్న ల్యాబ్ కు తరలిస్తున్నారు.ఐసీఎంఆర్ ఆమోదం తెలిపిన మేరకు విశాఖ కేజీహెచ్ లో సెంట్రిఫ్యూజ్ లు, డీప్ ఫ్రీజర్లు, శాంపిల్ స్టోరేజీ సిస్టమ్స్, అనలిటకల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫీల్డ్ శాంపిలింగ్ కిట్లు ఈ ల్యాబ్ లు ఉన్నాయి. సుమారు రూ.80 లక్షలతో కొనుగోలుచేసిన అత్యాధునిక పరికరాలు/ యంత్రాలను బయో సేఫ్టీ ప్రమాణాలకు ల్యాబ్ లో ఏర్పాటయ్యాయి. బయో మార్కర్స్ టెస్టింగ్ ద్వారా కిడ్నీ బాధితులను ప్రాథమిక దశలోనే అతి త్వరగా గుర్తించేందుకు వీలుందని మెంటార్ డాక్టర్ రవిరాజ్, ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ డాక్టర్ జి. ప్రసాద్ వెల్లడించారు. మూత్ర నమూనాలను 'బయో మార్కర్ విధానంలో పరీక్షించడంవల్ల రానున్న మూడు, నాలుగు సంవత్సరాల్లో కిడ్నీ వ్యాధుల బారినపడేందుకు అవకాశం ఉన్నట్లయితే సూక్ష్మ స్థాయిలో తెలిసిపోతుందని వివరించారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మూకుమ్మడిగా ఇటువంటి పరీక్షలు చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు. మూత్ర నమూనాల సేకరణలో బాధితుల కుటుంబ నేపథ్యం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ ఈ పరీక్షల ద్వారా రానున్న మూడు, నాలుగేళ్లలో కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందా? లేదా? వస్తే ఏ స్థాయిలో వచ్చేందుకు అవకాశాలున్నాయి? అన్న వాటిపై స్పష్టత వస్తుందని వైద్యులు వెల్లడించారు.ఈ ఫలితాల ఆధారంగా రోగులు తగిన జాగ్రత్తలతో వ్యవహరించేందుకు, వైద్యాన్ని అందించేందుకు సులువవుతుందని తెలిపారు. దీనివల్ల వ్యాధి ముదరకుండా... కిడ్నీలు చెడిపోకుండా ఉండేందుకు వీలుంది.

## ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది
## అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తిచారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ పక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్‌కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు.

## ట్రేడింగ్‌లో మెళకువలంటూ..
# 1.36 కోట్లు కొట్టేశారు..?



హైదరాబాద్: ట్రేడింగ్‌లో మెళకువలు చెబుతామంటూ సైబర్ నేరాల ముఠా ఓ ఐటీ ఉద్యోగిని నుంచి 1.36 కోట్లు దోచుకున్నారు. నగరంలో కమలానగర్‌కు చెందిన ఓఐటీ ఉద్యోగిని సెప్టెంబర్ నెలలో ఫేస్‌బుక్‌లో ఒక లింక్‌ను క్లిక్ చేసింది. బీఓబీక్యాప్స్ ఇన్ఫర్మేషన్ లర్నింగ్ గ్రూప్స్(ఎఫ్516) పేరుతో ఉన్న ఒక వాట్సాప్ గ్రూప్‌కు నెంబర్ యాడ్ అయ్యింది. అందులో ఇద్దరు సైబర్ దొంగలు మారు పేర్లతో వేర్వేరుగా మాట్లాడారు. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఏ స్టాక్స్ ఎలాంటి లాభాలొస్తాయనే విషయంలో మెళకువలు చెబుతామంటూ యూజర్ ఐడీ ఇచ్చారు. దీంతో బీవోబీక్యాప్స్ క్యూల్‌బి- ఇన్.కామ్ పేరుతో ఉన్న లింక్‌ను పంపించి అందులో ఖాతాను క్రియేట్ చేసుకొని రూ. 2 లక్షలు పెట్టుబడి పెట్టింది. దీంతో కొన్ని లాభాలు వచ్చాయి, అందులో నుంచి వెయ్యి రూపాయలు విత్ డ్రా చేసుకుంది. దీంతో సదరు ఐటీ ఉద్యోగినికి ఇదంతా నమ్మకమైన వ్యవహారమే అనిపించింది. వారం రోజుల తరువాత 'మీకు ట్రూ అల్టా బయో ఎనర్జీ ఐపీఓ ఓపెన్ అయ్యింది, మీరు వెంటనే ఇన్వెస్ట్ చేయండి, అందులో మేం కూడా కొంతఫండింగ్ చేస్తాం' అంటూ నమ్మించారు. దీంతో రూ. 53.96 లక్షలు, రూ.68లక్షలు మరోసారిఇలా రెండు సార్లు ఇన్వెస్ట్ చేసింది. దీంతో స్క్రీన్‌పై రూ. 2 కోట్ల లాభం కన్పించింది. అందులో నుంచి కొంత డబ్బువిత్ డ్రా చేసుకోవడానికి ఆమె ప్రయత్నించింది. తమకు రూ.31లక్షల కమిషన్ చెల్లించిన తరువాత డబ్బు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తామని సైబర్‌నేరగాళ్లు సూచించారు. అకౌంట్లో ఉన్నడబ్బులో మినహాయించుకొని తమకు రావాల్సింది ఇవ్వాలంటూ బాధితురాలు కోరగా అందుకు వారు నిరాకరించారు.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత?

హైదరాబాద్, : నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి.మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి.

# ప్రజాసేవే పరమార్థమైన మహా దాత..!



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు. చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉ ంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలు పొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు. మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపా ధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్తవానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటొ మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసా హారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు.

అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు.

కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు,

స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగిం చడానికి ప్రయత్నించలేదు.

తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100ఎకరాల భూమిని దానం చేశారు. .1961లో ఉంగుటూరు మం డలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహిం చారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు.

# అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ



హైదరాబాద్, : ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూశాఖలో పాసుపుస్తకాలు మొదలుకొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో తెలంగాణ లో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వలపన్నుతోంది. ఎందరో చిక్కుతున్నారు. మరెందరో తప్పించుకుంటు న్నారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు ప్రజలకు పనులు చేసి పెట్టకుండా లంచాలు మేస్తున్నారు. రెరా అధికారి బాలకృష్ణ మొదలు అనేకమంది పట్టుబడ్డారు. నీటిపారుదల శాఖలో తిమింగలాలు పట్టుబడ్డాయి. వందలకోట్లు అప్పనంగా సంపాదించినా నాయకులు, ఉద్యోగులు అక్రమాస్తులపై మక్కువ వదలడంలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో ఎక్కడ చూసినా ఎసిబి కేసులు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి. రాజకీయ నాయ కులు, అధికారులు బినామీల పేరుతో ఆస్తులు కూడగడుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు ఈ విషయాలను పెద్దగా పట్టించుకోక పోవడం గమనార్హం. రాజకీయ నాయకులు కూడా ఆస్తుల వివరాలు ప్రకటించాల్సి ఉన్నా కొందరు మాత్రమే వెల్లడిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు వారితోపాటు వారి కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలు నామినేషన్ సమయంలో అఫిడవిట్‌లో వివరించాల్సి ఉంటుంది. పలు పార్టీల్లో ఉన్న కొందరు రాజకీయ నేతలు ప్రజాప్ర తినిధులు ఎన్నికైన తర్వాత అక్రమార్జనతో కోట్లకు పడుగలెత్తారు. గుత్తేదారుల నుంచి పర్సెంటేజీలు మొదలుకొని ప్రభుత్వ, ఆస్తులను ఆక్రమించుకొనే వరకు మరీ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు మామూళ్ల వసూలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇది నిజమని తెలిసినా వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు.

నిషేధిత ఆస్తులు సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి కొందరు కోట్లు సంపాదించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ శాఖలో ఉద్యోగుల బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన ఉదంతం మనకు తెలిసిందే. నీటిపారుదలశాఖ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, నగరపాలకసంస్థ, పురపాలకలు, విద్యుత్‌శాఖ పరిధిలో జరిగే ప్రతి పనుల్లో అధికారులు, ఉన్నతాధికారులు, నేతలకు పర్సెంటీజీలు అందుతాయనేది బహిరంగ రహస్యమే. పోలీసుశాఖలో నెలసరి మద్యం మామూళ్లు, కేసుల వ్యవహారాల్లో వసూళ్ల దందా మామూలై పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాల పలు పంథాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, ఉన్నతాధికారులు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమాస్తులు కూడగడితే శిక్ష తప్పదని కోర్టు మరోమారు రుజువు చేసినా అక్రమార్కులు తమ చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. మద్య నిషేధ, అబ్కారీ శాఖలో కానిస్టేబుళ్లు మొదలు కొని ఉన్నతాధికారుల వరకు నెలసరి మామూళ్లు పుచ్చుకుంటున్నారు. అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని రుజువు చేస్తున్నా ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇకపోతే నాయకులు కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడు తున్నారు.

# అజరామరం.. ఆ గానం!

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతాభ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు.

# సిటీ చుట్టూ రేడియల్ రింగ్



హైదరాబాద్, : హైదరాబాద్ తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జలమండలి 8 వేల కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర 'రేడియల్ రింగ్ మెయిన్' పేరుతో ప్రధాన పైపులైన్ వ్యవస్థను నిర్మించనున్నారు. కృష్ణా, గోదావరి, మంజీరా వంటి అన్ని నీటి వనరులను ఈ రింగ్ మెయిన్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఏదైనా ఒక ప్రాంతంలో పైపులైన్ పాడైతే.. మరో మార్గం ద్వారా నీటిని మళ్లించి సరఫరాకు అంతరాయం లేకుండా చేయవచ్చు. నగరమంతటా 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోంది. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా.. నగరంలోని ఏ ఒక్క ప్రాంతంలోనూ నీటి కరువు లేకుండా చూడాలని జలమండలి నడుం బిగించింది. దీని కోసం సుమారు 8 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఒక ప్రత్యేకమైన తాగునీటి ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరానికి నలుదిశల నుండి వచ్చే నీటి వనరులను ఒకదానితో ఒకటి కలిపేలా ఒక భారీ నెట్‌వర్క్‌ను నిర్మించడమే ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశం. సాధారణంగా నగరానికి ఒక్కో వైపు నుండి ఒక్కో నది లేదా రిజర్వాయర్ నీరు వస్తుంది. అయితే.. ఏదైనా ఒక పైపులైన్ పాడైతే ఆ ప్రాంతానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఇలాంటి సమస్య రాకుండా ఉండటానికి, నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర ఒక పెద్ద రింగు లాంటి ప్రధాన పైపులైన్‌ను ఏర్పాటు చేస్తారు. దీనినే 'రేడియల్ రింగ్ మెయిన్' అని పిలుస్తారు. దీనికి అదనంగా మరో 96 కిలోమీటర్ల మేర చిన్న పైపులైన్ల ద్వారా నగరంలోని వివిధ వాటర్ ట్యాంకులకు కనెక్షన్ ఇస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నదులతో పాటు సింగూరు, మంజీరా.. జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి తాగునీరు అందుతోంది. ఈ కొత్త ప్రాజెక్టు వల్ల ఈ నీటి వనరులన్నీ ఒకే వ్యవస్థతో అనుసంధానం అవుతాయి. ఉదాహరణకు మంజీరా పైపులైన్‌కు రిపేర్లు వస్తే.. వెంటనే అదే రింగ్ మెయిన్ ద్వారా గోదావరి లేదా కృష్ణా జలాలను ఆ ప్రాంతానికి మళ్లించవచ్చు. నగరం చివరన ఉన్న ప్రాంతాలకు కూడా సమానమైన నీరు అందుతుహైదరాబాద్ ప్రజలకు రోజులో ఎప్పుడైనా నీరు వచ్చేలా (24/7 నీటి సరఫరా) చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రింగ్ మెయిన్ వ్యవస్థ ఎంతో అవసరం. రాబోయే రెండేళ్లలో గోదావరి రెండు, మూడు దశల పనులు కూడా పూర్తవుతాయి. ఆ నీటిని కూడా ఈ రింగ్ మెయిన్‌కు కలిపితే.. భవిష్యత్తులో నీటి ఎద్దడి అనే మాట వినిపించదు. పాత పైపులైన్లు తరచూ పగిలిపోవడం వల్ల నీరు వృథా కావడమే కాకుండా... మరమ్మతులు చేసే వరకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఈ కొత్త పైపులైన్లు వేయడం వల్ల నిర్వహణ కూడా సులభం అవుతుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు రాబోయే 50 ఏళ్ల వరకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో 'ట్రౌట్' చేపల సాగు కేంద్రం

రంగారెడ్డి,: హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికత తో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకా శాలు మెరుగుపడతాయి. మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది. సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్' చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు (జనవరి 5) ప్రారంభించనున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది.

అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడా పనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే

అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభు త్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు. హైదరా బాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# మళ్లీ రేసులోకి ధర్మాన



శ్రీకాకుళం, : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకుల్లో ఒకరిగా ధర్మాన ప్రసాదరావు కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన రాజకీయ జీవితం దశాబ్దాల పాటు సాగింది. కాంగ్రెస్ పార్టీ లో దీర్ఘకాలం పనిచేసిన ఆయన, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింత బలమైన నాయకుడిగా ఎదిగారు. 1989లో తొలిసారి శాసనసభలో అడుగుపెట్టిన ధర్మాన, అదే సమయంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ 2014 వరకు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర విభజన తరువాత రాజకీయ పరిస్థితులు మారాయి. అనుకోని పరిణామాల మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించినా, తర్వాత అదే నేత ఆధ్వర్యంలో పని చేయాల్సి వచ్చింది. పార్టీ మారిన తర్వాత కూడా ఆయన రాజకీయ అనుభవం కారణంగా వైసీపీలో ప్రాధాన్యం దక్కింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పార్టీ నుంచి బయటకు వస్తారన్న ప్రచారం సాగింది. దానికి అనుగుణంగా దాదాపు ఏడాది పాటు ఆయన రాజకీయంగా మౌనంగా ఉండిపోయారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల మాత్రం ధర్మాన మళ్లీ యాక్టివ్‌గా మారారు. ఈ మార్పు వెనుక కుమారుడి రాజకీయ భవిష్యత్తే ప్రధాన కారణమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు సరైన రాజకీయ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ధర్మాన మళ్లీ రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ధర్మాన ప్రసాదరావుకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాల మధ్య ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ( చేసిన వ్యాఖ్యలు రాజకీయ వేడిని పెంచాయి. ఆయన ధర్మాన సోదరులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, పార్టీని నాశనం చేస్తున్నారంటూ బహిరంగంగా విమర్శించారు. తన పరాజయాల వెనుక కొన్ని రాజకీయ కుటుంబాల పాత్ర ఉందని కూడా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తూ, ధర్మాన కుటుంబాన్ని నమ్మవద్దని కోరిన సందర్భాలు ఉ న్నాయి. అయితే ఈ వ్యాఖ్యల అనంతరం దువ్వాడ శ్రీనివాస్ పార్టీ నుంచి సస్పెండ్ కావడం గమనార్హం. ఇప్పుడు అదే సమయంలో ధర్మాన ప్రసాదరావుకు మరింత ప్రాధాన్యం పెరగడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా లో ధర్మాన కుటుంబానికి ఉన్న పట్టు దృష్ట్యా, జగన్ వారి సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నారని సమాచారం.

# బస్సు డ్రైవర్... దేశాధ్యక్షుడు ఎలా అయ్యారు..

న్యూఢిల్లీ: వెనిజుల అధ్యక్షుడిని అమెరికా అరెస్ట్ చేసింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అదే కాదు, మదురో ను అరెస్ట్ చేసిన ఫోటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమెరికా సైన్యం విజయవంతమైన పని చేస్తుందని అందులో రాసుకొచ్చారు. మదురో ను అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్తున్న ఫోటోలు ట్రంప్ పోస్ట్ చేయడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చకు దారితీస్తోంది. మదురో అరెస్ట్ తర్వాత వెనిజులా ప్రాంతంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో అమెరికా ఏం చేస్తుంది? తనకు నచ్చిన వ్యక్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయిస్తుందా? ఉన్న ప్రభుత్వాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని.. తోలుబొమ్మ లాగా ఆడిస్తుందా.. ఈ ప్రశ్నలకు మరి కొద్ది రోజుల్లోనే సమాధానాలు లభిస్తాయి. మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత అమెరికా సంబరాలు చేసుకుంటున్నది. వాస్తవానికి మదురో ఓవర్ నైట్ లో వెనిజులా దేశానికి అధ్యక్షుడు కాలేదు. అతడు చిన్న స్థాయి నుంచి తన జీవితాన్ని మొదలుపెట్టాడు. ఒక బస్సు డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత రాజకీయాలలోకి వచ్చాడు. క్రమ క్రమంగా ఎదిగాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన.. వెనిజులా అధిపతి హ్యూగో చావేజ్ కు ప్రధాన అనుచరుడిగా మారిపోయారు. ఆ తర్వాత రాజకీయాలలో ఎదిగారు. చావెజ్ కన్ను మూసిన తర్వాత 2013లో వెనిజులా దేశానికి అధ్యక్షుడయ్యారు. అయితే ఆ దేశాన్ని ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టింది. ఇదే క్రమంలో మదురో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. అమెరికాకు అక్రమంగా మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని విమర్శలు వినిపించాయి. చివరికి అమెరికా మాదక ద్రవ్యాలను సాకుగా చూపించి.. వెనిజులా మీద దాడి చేసింది. మదురో ను అరెస్ట్ చేసింది. మదురో మొదటి నుంచి కూడా స్వయం ప్రతిపత్తి కల నాయకుడు. అనేక సందర్భాలలో అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు. ఇది సహజంగానే అమెరికాకు కడుపు మంటగా మారిపోయింది. దీంతో సమయం కోసం ఎదురుచూసిన ఆ దేశం. మదురో కు చెక్ పెట్టింది. అనేక విషయాలలో ఆయనకు అడ్డు తగిలింది. చివరికి దేశం మీద దాడి చేసి.. సైన్యాన్ని మోహరించి.. అరెస్టు చేయించింది. మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత.. అతడిని అమెరికా తన అదుపులో ఉంచుకుంటుంది. ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టిన తర్వాతనే బయటికి విడుదల చేస్తుందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఒకవేళ విడుదల చేసినా.. సొంత దేశంలో అతడిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టి.. కాలగర్భంలో కలిపేలా చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది. 2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలాయ్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సియల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై

500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగా యి.దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయా యి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి.

# బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలంటే శాలరీ మాత్రమే కాదు, ఇవీ ముఖ్యమే!




బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి చాలా మంది వివిధ అవసరాల కోసం బ్యాంకు నుండి లోన్స్ తీసుకుంటారు. పర్సనల్ లోన్,హోమ్ లోన్, గోల్డ్ లోన్ ఇలా పలు రకాల రుణాలను తీసుకుంటారు. రుణదాతలు కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని లోన్స్ జారీచేస్తాయి. బ్యాంకులు రుణాలు జారీ చేసేందుకు కేవలం శాలరీని మాత్రమే కాకుండా కొన్ని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు రుణాలు జారీచేసేందుకు ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటాయనే విషయాలు తెలుసుకుందాం!

బ్యాంకులు స్థిరమైన ఉద్యోగం ఉండే వారికి సాధారణంగా రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతారు. అయితే ఉద్యోగం, శాలరీ మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర అంశాలను రుణదాతలు పరిగణలోకి తీసుకుంటారు.

సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ

బ్యాంకులు లోన్ అప్రూవ్ చేయడంలో సిబిల్ స్కోర్ ఎంతో ప్రభావం చూపుతుంది. సాధారణంగా 750కి పైగా సిబిల్ స్కోర్ ఉంటే బ్యాంకులు సులభంగా లోన్స్ జారీచేస్తాయి. లేట్ పేమెంట్స్ ఒకే సమయంలో ఎక్కువ లోన్స్?కు అప్లై చేయడం వలన రుణదాతలు లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపవు. మీ క్రెడిట్ హిస్టరీలో లోన్స్, క్రెడిట్ కార్డులు, పేమెంట్స్ వంటి ఎన్నో అంశాలు ఉంటాయి.

రుణదాతలు మీరు లోన్స్?కు అప్లై చేసిన సమయంలో డెబ్ట్-టు-ఇన్?కమ్ రేషియోను బ్యాంకులు చెక్ చేస్తాయి. మీ ఆదాయంలో 40 నుండి 50 శాతాన్ని అప్పులు చెల్లిస్తున్నందుకు వినియోగిస్తుంటే, బ్యాంకులు మీకు కొత్తగా అప్పులు ఇచ్చే అవకాశం లేదు. పాత లోన్స్ తీర్చడం వలన కొత్తగా లోన్ పొందే అవకాశం పెరుగుతుంది.

రుణగ్రహీత వయస్సు, రీపేమెంట్ కెపాసిటీ

బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు వంటి రుణదాతలు సాధారణంగా తక్కువ వయస్సు ఉన్నవారికే లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపుతాయి. సాధారణంగా 21 నుండి 60 ఏళ్ల లోపు వారికి లోన్స్ ఇస్తారు. వయస్సు ఆధారంగా రుణగ్రహీత రీపేమెంట్ కెపాసిటీని అంచనా వేస్తారు. పర్సనల్ లోన్ అప్రూవల్ అనేది ఆదాయం, క్రెడిట్ స్కోర్, స్థిరమైన ఉద్యోగం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

లోన్ పొందాలంటే కనీస ఆదాయం ఎంత ఉండాలి? బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుండి సులభంగా లోన్ అప్రూవల్ పొందాలంటే నెలకు రూ.15,000 నుండి రూ.25,000 వేతనం ఉండాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. అయితే రుణగ్రహీత నివసించే ప్రాంతం గ్రామీణ ప్రాంతం / పట్టణ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు స్థిరమైన ఆదాయం ఉండదు కాబట్టి ఇతర ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రుణదాతలు లోన్స్ జారీచేసేందుకు ఆదాయం మాత్రమే కాకుండా, రుణగ్రహీత నివసించే ప్రదేశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. రుణాలు పొందాలనుకునే వ్యక్తికి ఉద్యోగం, శాలరీ స్లిప్స్ వంటివి లేకపోతే సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ ఇతర ఆదాయా మార్గాలను పరిగణలోకి తీసుకుంటారు. ఉద్యోగం లేదా శాలరీ స్లిప్స్ లేనివారికి లోన్స్ జారీచేసేందుకు రుణదాతలు సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి.


### తిరిగి పుంజుకుంటున్న రూపాయి..

# ఒక్క రోజే 97 పైసలు జంప్



గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒత్తిడిని ఎదుర్కొన్న భారత రూపాయి, ఎట్టకేలకు తిరిగి పుంజుకుంది. అమెరికన్ డాలర్ విలువ స్వల్పంగా బలహీనపడటం, దేశీయ మార్కెట్లలోకి పెట్టుబడులు తిరిగి రావడంతో రూపాయి మారకం విలువ ఒక్క రోజే 97 పైసలు బలపడింది. దీనితో ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89.27 వద్ద కొనసాగుతోంది. ఈ రికవరీ ఎగుమతిదారులు, దిగుమతి దారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. అమెరికా ఆర్థిక విధానాల్లో మార్పులు. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా మారడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొద్ది నెలలుగా రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్ట స్థాయిలకు పడిపోయి ఆందోళన కలిగించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెలలోనే రూపాయి విలువ తొలిసారిగా రూ. 91 మార్కును దాటి 91.14 వద్ద ఆల్‌టైమ్‌లో రికార్డును తాకింది. అమెరికా విధించిన 50 శాతం దిగుమతి సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ పెట్టుబడిదారుల ఉపసం హరణ రూపాయిని పాతాళానికి నెట్టాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయానుకూలంగా జోక్యం చేసుకుని డాలర్లను విక్రయిం చడం, తాజాగా డాలర్ ఇండెక్స్ తగ్గడంతో రూపాయి మళ్ళీ 90 మార్కు దిగువకు చేరి బలమైన స్థితిలోకి రావడం విశేషం.

# ఏడాదికి ఒకేసారి.. టోల్ ఛార్జీ రూ.15 మాత్రమే



జాతీయ రహదారులపై ప్రయణించే ప్రైవేట్ వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం వార్షిక పాస్‌లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చాలా తక్కువ ధరకే ఎక్కువ సార్లు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం కల్పిస్తోంది.వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్‌లకు భారీ స్పందన లభించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా వెల్లడించారు. వాహనదారులు పెద్ద సంఖ్యలో వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లను ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. టోల్ గేట్ల వద్ద అధిక ఛార్జీలను తగ్గించుకునేందుకు వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లు ఎంతగానే ఉ పయోగపడతాయన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలోనే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాసులను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఈ నాలుగు నెలల కాలంలోనే 40 లక్షల వార్షిక ఫాస్టా ట్యాగ్ పాస్‌లు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కర తెలిపారు. 2026 నాటికల్లా దేశ వ్యాప్తంగా ఆటో మేటిక్ టోల్ కలెక్షన్ పద్ధతి అమలు కానున్నట్లు తెలిపారు. టోల్ ఛార్జీ కేవలం రూ. 15 పడుతోందని, చాలా తక్కువ ధరకే ప్రైవేట్ వాహనదారులు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం లభిస్తుందన్నారు. వార్షిక టోల్ పాస్ కింద ఒకేసారి రూ. 3000 చెల్లిస్తే సరిపోతుంది. ఏడాది మొత్తం ఉపయోగించుకోవచ్చు.

# 2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న నవీ ముంబయి విమానాశ్రయం సహా తమ ఎనిమిది విమానాశ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్(ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు. వచ్చే ఏడాది నవీ ముంబయి విమానాశ్రయం వల్ల ఈ సంఖ్య 12 కోట్లకు చేరుతుంద'ని చెప్పుకొచ్చాయి. ప్రస్తుతం ఏఏహెచ్ఎల్ చేతిలో ముంబయి, అహ్మదాబాద్, తిరువనంతపురం, జైపుర్, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు విమానాశ్రయాలున్నాయి. ఈ ఏడాది అక్టోబరులో ప్రదాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఈ నెల 25న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించనుంది.

# ఇన్‌స్టాగ్రామ్ వాడేవారికి అలర్ట్..అమలులోకి కొత్త రూల్!

***ఇన్‌స్టాగ్రామ్ వాడే వాళ్లకు బిగ్ అలర్ట్.***

తాజాగా కొత్త రూల్స్ తీసుకువచ్చింది ఇన్‌స్టాగ్రామ్. హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉ ంటుందని కూడా వెల్లడించింది.

అనవసర హ్యాష్ ట్యాగ్స్ వాడకుండా ఆ కంటెంట్ కు సంబంధించిన వాటిని మాత్రమే వాడాలని పేర్కొంది. 2011లో హ్యాష్ ట్యాగ్స్ ప్రవేశపెట్టింది ఇన్‌స్టాగ్రామ్. అప్పటి నుంచి ఎడాపెడా హ్యాష్ ట్యాగ్స్ వాడేస్తున్నారు కంటెంట్ క్రియేటర్లు. ఒక పోస్టుకు 30 హ్యాష్ ట్యాగ్స్ కూడా జోడించే అవకాశం కల్పించింది. అయితే ఇప్పుడు దానిపై పరిమితి విధిస్తూ కేవలం 5 మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది ఇన్‌స్టాగ్రామ్.

హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.




# సిక్స్ సెవన్ ఇయర్ గురించి తెలుసా..?

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్కిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు.ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్కిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు.ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్కిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి.మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట.అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ!జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్కిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది.స్కిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తు న్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలుతాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చేఅవకాశంఉందని అంటున్నారు.


# నెలల శిశువుకు కడుపునొప్పి వస్తుందా?

మా పాపకు రెండున్నర నెలలు. చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఐదున్నర కిలోల బరువు ఉంది. తల్లి పాలే పడుతున్నాం. పాప మల విసర్జన సరిగా లేదు. పోయిన వారంలో నాలుగు రోజుల తర్వాత విరేచనం అయింది. అయిదు రోజులు గడిచినా ఈ వారంలో ఇంకా విరేచనం కాలేదు. పిల్లల డాక్టర్‌కి చూపిస్తే.. కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. రెండు రకాల ఓరల్ డ్రాప్స్ (చుక్కల మందు) ఇచ్చారు. పాలు ఎక్కువగా తాగకుండా చూసుకోమని సలహా ఇచ్చారు. ఆ మందులు వాడిన మరుసటి రోజు కూడా మోషన్ కాలేదు. అప్పుడప్పుడూ ఏడుస్తున్నది. కడుపు నొప్పితో ఏడుస్తుందేమోనని అనుకుంటున్నాం. అడపాదడపా పాలు తాగిన తర్వాత వాంతి చేసుకుంటున్నది. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? బరువు చక్కగానే ఉంది. తల్లిపాలు మాత్రమే తాగే పిల్లలు రోజూ మోషన్‌కి పోకపోతే కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పిల్లలకు రోజుకు అయిదుసార్లు విరేచనాలు కావొచ్చు. అయిదు రోజులకు ఒకసారి విరేచనం కావొచ్చు. రెండూ సాధారణమే. కాకపోతే బిడ్డ కొద్దిగా అసౌకర్యంగా ఉన్నట్టు, ఇబ్బందిపడుతున్నట్టు చెప్పారు. అది బహుశా కడుపులో గ్యాస్ ఏర్పడడం వల్ల కలిగి ఉండొచ్చు. ఆరు నెలలలోపు శిశువులకు ఈ సమస్య కూడా సాధారణమైనదే. మీకు డాక్టర్లు ఓరల్ డ్రాప్స్ ఇచ్చారని చెప్పారు. అవి గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అడపాదడపా వాడొచ్చు. ఇంకో ముఖ్యమైన విషయం.. తల్లిపాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకుని ఓ పదిహేను, ఇరవై నిమిషాలు నిటారుగా ఉంచుకుంటే.. తేన్పులు వచ్చి రిలీఫ్‌గా ఉంటుంది.కాకపోతే తల్లి భోజనంలో మసాలాలు, కారాలు తగ్గించుకోవాలి. అలాగని పథ్యాలు చేయాల్సిన అవసరం లేదు. ఆరు నెలల్లోపు పిల్లలు పాలు తాగిన తర్వాత వాంతులు చేసుకుంటే పెరుగులా రావడం సహజం.



సాధారణంగా వాంతి అయినప్పుడు అన్నవాహిక నుంచి ఆహారం బయటపడుతుంది. కానీ ఆరు నెలల్లోపు పిల్లలకు వాంతి అయితే జీర్ణాశయానికి చేరిన పాలు తిరిగి బయటికి వస్తాయి. చిన్న వయసు శిశువుల్లో అన్న వాహికకు, జీర్ణాశయానికి మధ్యన ఉండే కండరాలు బలహీనంగా ఉంటాయి. కాబట్టి జీర్ణాశయం చేరిన పాలు తిరిగి అన్నవాహికలోకి వస్తాయి. అందుకే వాంతి అయినప్పుడు బయటపడిన పాలు పెరుగులా ఉంటాయి. ఆ వాంతులకు కంగారుపడకండి. బిడ్డ బరువు సరిగా ఉండి, హుషారుగా ఉంటే దీనికి ప్రత్యేకమైన చికిత్స అవసరమే లేదు. ఒకవేళ బిడ్డకు వాంతులు ఆకుపచ్చ రంగులో అయితే, పొట్ట అకస్మాత్తుగా ఉబ్బితే వెంటనే డాక్టర్‌కి చూపించాలి. సాధారణంగా వచ్చే పాలలాంటి, పెరుగులాంటి వాంతులకు కంగారుపడాల్సిన అవసరం లేదు. మీ బిడ్డకు గ్యాస్ వల్ల పేగుల్లో నొప్పి కలిగి ఉండి ఉంటుంది. ఇప్పటికే పిల్లల వైద్యులు చూశారు. కాబట్టి కంగారు పడకండి.

## ఈ నడక గుండెకు భరోసా



తిండి కలిగితే కండ కలదోయ్ అన్నట్టే, కొవ్వు పెరిగితే.. గుండె జబ్బు కలుగోయ్ అంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. గుండె ఆరోగ్యానికీ, శరీరంలో కొవ్వుకీ సంబంధం ఉంది. గుండెలో ఉన్న సమస్యకు, శరీరంలో ఉన్న కొవ్వుకి ఒకటే పరిష్కారం. వ్యాయామం. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు. గుండె ఆరోగ్యాన్ని పెంచుకునే వ్యాయామం చేస్తూ.. కొవ్వుని తగ్గించేలా కొన్ని నియమాలు పాటిస్తే డబుల్ బెనిఫిట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అదేమిటంటే.. ట్రెడ్ మిల్ మీద కేవలం పరుగే కాక నడకనూ అలవాటు చేసుకోవాలి. రోజువారీగా ట్రెడ్ మిల్ మీద పరుగెత్తే సమయంలో పది నుంచి పన్నెండు శాతం తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమయాన్ని నడకకు కేటాయించాలని చెబుతున్నారు. ఆ నడక కూడా ట్రెడ్ మిల్ మీదే. నడకలోనూ వేగం ఉండాలన్నది నిబంధన. గంటకు రెండు నుంచి మూడు మైళ్ల వేగంతో ట్రెడ్ మిల్ స్పీడ్‌ని సెట్ చేసుకోవాలి. ఈ వేగంతో 30నిమిషాల నుంచి 60 నిమిషాల పాటు వాక్ చేయాలి. ఇలా వారంలో మూడుసార్లు చేస్తే శరీరంలోని కొవ్వు నిల్వలు కరిగిపోవడంతోపాటు రక్తంలోని గ్లూకోజ్ అంతా ఖర్చవుతుందట. కొత్తగా కొవ్వు పేరుకునేకి ఆస్కారమూ ఉండదు. సుదీర్ఘమైన స్పీడ్‌వాక్ గుండె వేగాన్ని మెరుగుపరుస్తుంది. రెండు సమస్యలూ ఉన్నట్లయితే.. మీ వ్యక్తిగత ఫిట్‌నెస్ ట్రైనర్ సలహా తీసుకున్న తర్వాతే ట్రెడ్ మిల్ మీద ముందడుగు వేయండి.

## డిజిటల్ భద్రతే ముఖ్యం!



నేటి డిజిటల్ ప్రపంచంలో.. సోషల్ మీడియా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమై పోయింది. వినోదంతోపాటు కమ్యూనికేషన్, సృజనాత్మకతలోనూ ఇదే కీలకంగా మారింది. అయితే, పెద్దల వరకు సత్ఫలితాలను అందిస్తున్న సామాజిక మాధ్యమం.. పిల్లలకు లేనిపోని చిక్కులు తెచ్చిపెడుతున్నది. ఈ క్రమంలో 'డిజిటల్ భద్రత'పై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. సోషల్ మీడియా వినియోగానికి '13 ఏళ్లు' అనేది చట్టపరమైన కనీస వయస్సు. అయినప్పటికీ, చాలా సందర్భాల్లో వయసు కన్నా.. అవగాహనే ముఖ్యమని పరిశీలకులు చెబుతున్నారు. దాంతోపాటు భావోద్వేగ, సామాజిక సంసిద్ధత కూడా ఉండాలని అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. మూడు నుంచి 17 ఏళ్ల పిల్లలలో 99శాతం మంది ప్రతిరోజూ ఎంతోకొంత సమయం స్క్రీన్‌పై గడుపుతున్నారట. ఇక ఆన్‌లైన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాట్‌ఫామ్‌గా గుర్తింపున్న యూట్యూబ్‌ను 89శాతం మంది పిల్లలు ఉపయోగిస్తున్నారట. అంతేకాకుండా.. 13 ఏళ్లకన్నా తక్కువ వయసు ఉన్న పిల్లల్లో ఎక్కువ మందికి కనీసం ఒక సోషల్ మీడియా యాప్, సైట్లో సొంత ప్రొఫైల్ ఉన్నదట. ఐదు నుంచి ఏడేళ్ల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులలో.. మూడింట ఒకవంతు మంది తమ బిడ్డకు సోషల్ మీడియా ప్రొఫైల్ ఉన్నట్లు చెప్పారు. అదే ఎనిమిది నుండి 11 ఏళ్ల పిల్లలలో.. 60శాతం మంది సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నారట. దీన్నిబట్టి.. టీనేజర్లు, ప్రీ టీనేజర్లలో అధికశాతం మంది సోషల్ మీడియాను వాడుతున్నట్లు తేలింది. వీరిలో చాలామంది వినోదం కోసం,

చదువుకు సంబంధించిన విజ్ఞానాన్ని పెంచుకోవడానికే యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాలను ఆశ్రయిస్తున్నారు. అదే సమయంలో సోషల్‌మీ డియాపై అవగాహన లేమితో లేనిపోని సమస్యల్లో కూరుకుపోతు న్నారు. సైబర్ బెదిరింపులు, గోప్యత, డేటా చోరీలాంటి వాటికి గురవుతున్నారు.

భద్రత, బాధ్యతే ముఖ్యం..: పిల్లలకు ఆన్‌లైన్ భద్రతతోపాటు బాధ్యతగా వ్యవహరించడంపై అవగాహన కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ భద్రత, ఫొటోలు, వీడియోలను పంచుకోవడంతోపాటు హానికరమైన కంటెంట్‌ను గుర్తించడంలో వారికి సహాయపడాలి. దీనివల్ల సైబర్ దాడులు, ఏఐ మార్ఫింగ్ ప్రమాదాలను పిల్లలు అర్థం చేసుకుంటారు. అప్పుడే, సురక్షితమైన ఎంపికలు చేసుకోవడానికి సన్నద్ధమవుతారు. సామాజిక మాధ్యమాల్లోనూ సురక్షితంగా ఉంటారు. అంతేకాకుండా.. సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించినప్పుడే.. దాని నుంచి ప్రయోజనాలను పొందగలుగుతారు. లేకుంటే.. పిల్లలు క్రూరమైన, హింసాత్మక, లైంగికపరమైన చిత్రాలను చూసే అవకాశం ఉంటుంది. ఇది వారి ప్రవర్తనపై దుష్ప్రభావం చూపుతుంది. ఇక చాలా సందర్భాల్లో తెలియకుండా తీసిన ఇబ్బందికరమైన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్నీ పంచుకుంటున్నారు. ఫలితంగా, సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు.


ఈ సూచనలు పాటించాల్సిందే!: పాస్‌వర్డ్‌లు, లాగిన్ వివరాలను గోప్యంగా ఉంచాలి. వాటిని స్నేహితులతోనూ పంచుకోవద్దు. పబ్లిక్ వై-ఫైకి కనెక్ట్ అయినప్పుడు సోషల్ మీడియా, ఇతర ఆన్‌లైన్ ఖాతాలను ఉపయోగించవద్దు. ఇతర కంప్యూటర్లు, గ్యాడ్జెట్లను ఉపయోగించిన తర్వాత..అన్ని ఖాతాల నుంచీ తప్పకుండా లాగ్ అవుట్ అవ్వాలి. అన్నిటికన్నా ముఖ్యంగా.. పాప్ అప్‌లపై క్లిక్ చేయవద్దు. అవి అశ్లీలత, స్కామ్ సైట్‌లకు దారితీయవచ్చు. తెలిసిన వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను మాత్రమే అంగీకరించాలి. ఆన్‌లైన్‌లో ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే.. స్క్రీన్‌షాట్ తీసుకొని, వాటి గురించి పెద్దలతో మాట్లాడాలి.

## పచ్చసొన వద్దనకండి!



గుడ్డులో పచ్చసొన తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని, అది గుండెకు ప్రమాదమని భావించి చాలామంది దాన్ని పకన పెడతారు. మరీ ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు గుడ్డులోని తెల్లసొనను మాత్రమే తిని పచ్చసొనను పారేస్తుంటారు. కానీ పచ్చసొనతో కలిపి తింటేనే గుడ్డు సంపూర్ణ ఆహారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం తెల్లసొన మాత్రమే తినడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎకువ. తెల్లసొన ఒక ఇన్‌ఫ్లమేటరీ ప్రొటీన్. దీనికి శరీరంలో మంటను కలిగించే స్వభావం ఉంటుంది. దీన్ని పచ్చసొనతో కలిపి తిన్నప్పుడు మాత్రమే అది సమతుల్యమైన, సంపూర్ణ ఆహారంగా మారుతుంది. పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉంటుందనే కారణంతో దాన్ని అందరూ విలన్‌గా చూస్తారు. కానీ, వాస్తవానికి గుడ్డులోని మెజారిటీ పోషకాలు అందులోనే ఉంటాయి. తెల్లసొనతో పోలిస్తే పచ్చసొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. మన శరీరానికి అవసరమైన కొలెస్ట్రాల్‌లో దాదాపు 85 శాతం మన కాలేయమే సొంతంగా తయారు చేస్తుంది. కేవలం 15 శాతం మాత్రమే మనం తినే ఆహారం ద్వారా అందుతుంది. శరీరం తనంతట తానుగా తయారు చేసుకునేది ఆరోగ్యానికి ఎప్పుడూ హానికరం కాదు. కణాల నిర్మాణం, హార్మోన్ల ఉత్పత్తి, మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి కొలెస్ట్రాల్ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చసొనను విస్మరించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా, మీ కండరాలు దృఢంగా తయారవ్వాలన్నా గుడ్డును పచ్చసొనతో కలిపి పూర్తిగా తినడమే శ్రేయసరం. మార్కెట్లో దొరికే కృత్రిమ ప్రొటీన్ల కంటే ప్రకృతి సిద్ధంగా ఉత్పత్తి అయ్యే గుడ్డు ద్వారా లభించే పచ్చసొన ఎంతో మేలు చేస్తుంది.

## కావాల్సినంత క్యాల్షియం




క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుందని చాలామంది పిల్లలకి ఉదయాన్నే పాలు తాగిస్తుంటారు. పిల్లలేకాదు పెద్దవారు కూడా క్యాల్షియం కోసం పాలు తాగుతుంటారు. వయసు పెరిగేకొద్దీ ఎముకల్లో బలం తగ్గుతుంది కాబట్టి వృద్ధులను కూడా పాలు తాగమని చెబుతుంటారు. క్యాల్షియం సప్లిమెంట్స్ కూడా వాడుతుంటారు. పాలతోపాటు ఈ ఆహార పదార్థాలకు మీ డైట్‌లో చోటివ్వండి. కావాల్సినంత క్యాల్షియం లభిస్తుంది. పాలు తాగకపోతే క్యాల్షియం అందదని చాలామంది అభిప్రాయం. కానీ, అది వాస్తవం కాదు. 100 మి.లీ. ఆవుపాల ద్వారా 120 మి.గ్రా. క్యాల్షియం అందుతుంది. అదే 100 మి.లీ. గేదెపాలు తీసుకుంటే.. 210 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది. ఇంతకు రెట్టింపు క్యాల్షియం అందించే పదార్థాలు ఉన్నాయి. అవేంటంటే..

బెస్ట్ సోర్స్: ఉలవల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రా. ఉలవల ద్వారా దాదాపు 290 మి.గ్రా. క్యాల్షియం అందుతుంది. నాన్ వెజ్, పాలు తీసుకోలేని వారికి ఉలవలతో క్యాల్షియం అవసరాలు తీరిపోతాయి.

ఎముకలు ఉక్కులా: రాగులు కూడా క్యాల్షియం రిచ్ సోర్స్. దాదాపు 100 గ్రా. రాగుల ద్వారా 350 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది. రాగి జావ, రాగి ఇడ్లీ, దోశ, రొట్టె ఇలా రకరకాల రూపాల్లో రాగులు టేస్ట్ చేయొచ్చు. వీటి వల్ల ఎముకలు ఉకులా మారతాయి.

అంతకుమించి: 100 గ్రా. తోటకూరలో దాదాపు 400 మి.గ్రా. క్యాల్షియం ఉంటుంది. ఆకుకూరల్లో క్యాల్షియం సమృద్ధిగా అందించే వాటిలో తోటకూర ముందువరుసలోఉంటుంది.

రుచికి రుచి: 100గ్రా. మునగాకులో 440 మి.గ్రా. క్యాల్షియం ఉంటుంది. మునగాకు పప్పు,తాలింపు, పొడి ఇలా రకాలుగా తినొచ్చు.


సూపర్‌ఫుడ్: అవిసె ఆకులు కూడా క్యాల్షియాన్ని అందించే సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. దాదాపు 100 గ్రా. అవిసె ఆకుల్లో 1200 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. ఎలాగైనా తినొచ్చు: 100 గ్రా. నల్లనువ్వుల్లో 1450 మి.గ్రా. క్యాల్షియం లభిస్తుంది.

## కిచ్‌కిచ్ తగ్గించుకోండి ఇలా

గొంతులో కిచ్‌కిచ్ ఉంటే ఇబ్బందే. మాటిమాటికీ గొంతు సవరించుకోవడం, కఫాన్ని ఉమ్మివేయడం కష్టమే. కొంతమందైతే కఫాన్ని మింగేస్తారు కూడా. అది చాలా ప్రమాదకరం. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియాలతో వ్యాధి నిరోధక శక్తి పోరాడుతున్నట్లు అర్థం. వ్యాధి నిరోధక శక్తి ఓడిపోతున్నప్పుడు మ్యూకస్ (కఫం లేదా శ్లేష్మం) ఏర్పడుతుంది. అది గొంతుకు అడ్డం పడుతుంది. జలుపు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకుదారితీస్తాయి.

దీనివల్ల వచ్చేదగ్గు రెండువారాల కంటే ఎక్కువ ఉంటే ప్రాణాంతకమైన క్షయ వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే మనం గొంతులో కిచ్‌కిచ్ అంతు చూద్దాం. అందుకు మందులతో పనిలేదు. మన వంటింట్లో ఉంటే చిట్కాలేంటో చూద్దాం.

పసుపు, పాలు : గోరు వెచ్చని పాలలో అర టీస్పూన్ పసుపు కలిపి తాగాలి. కాస్త నెయ్యి కూడా వేసుకోవచ్చు. గొంతులో గరగర మాయమై గొంతులో హాయిగా ఉంటుంది. అల్లం, దాల్చిన చెక్క : అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీపొడి కలిపి టీ పెట్టుకొని తాగేయాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. కాస్త తేనె కూడా కలుపుకోవచ్చు.



అల్లం టీ: అల్లంలో బ్యాక్టీరియాలను చంపే గుణాలున్నాయి. గొంతులో మంటను తగ్గించే లక్షణాలున్నాయి. కాబట్టి అల్లాన్ని మెత్తగా నూరి టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగితే గొంతులో కిచ్‌కిచ్ మాయం.పుదీనా టీ : పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆ నీటిని తాగేయాలి. అంతే.. మ్యూకస్ పెట్టే బెడద సర్దుకోవాల్సిందే.చామంతి టీ : ఇది పెద్దగా తెలియకపోవచ్చు. నిజానికి ఇది కూడా బాగా పనిచేస్తుంది. కొన్ని చామంతి రేకుల్ని నీటిలో వేసి మరిగించి తాగేయాలి. ఈ టీ బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. దీనిలో తేనె కూడా కలుపుకోవచ్చు.

# ధనుష్ మూవీలోకి సారా!



సినీ వైకుంఠపాళిలో ఎవరిని ఎప్పుడు ఏ పాము కాటేస్తుందో... ఏ నిచ్చెన ఎవరిని పైకి తీసుకెళుతుందో ఊహించడం కష్టం. కెరీర్ హాయిగా, జాలీగా సాగిపోతోందని అనుకునేంతలో కొన్ని అవకాశాలు చేజారిపోతుంటాయి. నిస్తేజంగా ఉన్న కొందరిని ఊహించని కొన్ని విజయాలు... హఠాత్తునగా నిచ్చెనలు ఎక్కించేస్తు ఒటాయి. ప్రస్తుతం రుక్మిణీ వసంత్, సారా అర్జున్ విషయంలో అదే జరుగుతోంది. 'కాంతార 2' సినిమాతో గొప్ప విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది రుక్మిణీ వసంత్. ఇప్పుడు ఆమె కెరీర్ గ్రాఫ్ బాగుంది. ఎన్టీఆర్, నీల్ మూవీలోనూ రుక్మిణీ వసంత్ నాయికగా చేస్తోంది. అయితే... ఆ క్రేజీ ప్రాజెక్టే... ఇప్పుడు ఆమె పాలిట శాపంగా మారిపోయింది. పలుమార్లు ఈ సినిమా షెడ్యూల్స్ పోస్ట్ పోన్ అయ్యాయి. దాంతో ఆర్టిస్టుల డేట్స్‌ను సెట్ చేసుకోవడం మేకర్స్‌కు పెద్ద కష్టంగా మారిపోయింది. ఇలాంటి సమయంలో ఓ కీలకమైన పాత్రను రుక్మిణీ వసంత్ చేజార్చుకోవాల్సి వచ్చింది. ప్రముఖ తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం 'కర' మూవీ చేస్తున్నాడు. ఇది ఏప్రిల్ 30న విడుదల కాబోతోంది. అలానే దీనితో పాటు తమిళరాసన్ పచ్చముత్తు దర్శకత్వంలోనూ ధనుష్ ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇందులో రుక్మిణీ వసంత్‌ను హీరోయిన్‌గా తీసుకున్నారు.

కానీ ఇప్పుడు ఆమె డేట్స్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో... ఆ స్థానంలోకి సారా అర్జున్ వస్తున్నట్టు తెలుస్తోంది. నిజానికి సారా అర్జున్ తమిళ ప్రేక్షకులకు సుపరిచితమే. బాలనటిగా ఆమె పలు తమిళ చిత్రాలలో నటించి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలానే యవ్వన ప్రాయం లోకి అడుగు పెడుతున్న తరుణంలో మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లోనూ నటించింది. అయితే... 'ధరుంధర్' మూవీతో సారా అర్జున్ రేంజ్ అమాంతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా 'ధురంధర్' ఫ్రాంచైజ్ చిత్రాలు రెండు కలిసి మూడువేల కోట్ల గ్రాస్‌ను సాధించడం చిన్న విషయం కాదు. ఆ సినిమాలలో నటించిన సారా... ఇప్పుడు ధనుష్ సరసన నటించడం అంటే... ఖచ్చితంగా ఆ ప్రాజెక్ట్ రేంజ్ పెరుగుతుంది. అయితే... దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.




# రెమ్యునరేషన్ లేకుండా సినిమా



సినిమా కళాత్మక వ్యాపారం. ఇక్కడ తారలు తమ ఇమేజ్‌ను బట్టి పారితోషకాల్ని డిమాండ్ చేస్తుంటారు. ఇక అగ్ర తారలైతే రెమ్యునరేషన్ విషయంలో ఏమాత్రం రాజీపడరు. కానీ ఈ ధోరణికి భిన్నంగా అగ్ర కథానాయిక తమన్నా 'ఓ రోమియో' అనే హిందీ సినిమాలో అతిథి పాత్రలో నటించినందుకుగాను ఎలాంటి పారితోషికాన్ని తీసుకోలేదట. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షాహిద్‌కపూర్, త్రిప్తి డిమ్రి జంటగా నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల సందర్భంగా దర్శకుడు విశాల్ భరద్వాజ్ రెమ్యునరేషన్ల అంశం గురించి మాట్లాడారు. కథానాయిక తమన్నా, 12th ఫెయిల్' ఫేమ్ విక్రాంత్ మస్సే ఈ సినిమాలో అతిథి పాత్రల్లో నటించారని, తనతో ఉన్న స్నేహసంబంధాలతో పాటు ఓ మంచి కథకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారిద్దరూ పైసా పారితోషికాన్ని తీసుకోకుండానే నటించారని, ఈ రోజుల్లో అంతటి ఉదార స్వభావం ఉన్న వారు అరుదని ప్రశంసించారు.

గెస్ట్‌రోల్ కోసం కొన్ని రోజులే కేటాయించినా.. ఇప్పుడున్న వ్యాపార దృక్కోణంలో ఉచితంగా నటించడం గొప్ప విషయమని బాలీవుడ్ వర్గాలంటున్నాయి. గత ఏడాది వచ్చిన 'ఓదెల-2' తర్వాత తెలుగులో తమన్నా మరే చిత్రానికి సైన్ చేయలేదు.

## అల్లు అర్జున్- ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్..

# ఎదురుచూపులు తప్పవా?






ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎక్కడ చూసినా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రాబోయే చిత్రాల గురించే చర్చ జరుగుతోంది. 'పుష్ప 2' సృష్టించిన ప్రభంజనం తర్వాత, బన్నీ తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'రాకా' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ అయినప్పటి నుంచే సోషల్ మీడియాలో దీనిపై రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. అట్లీ మార్క్ మాస్ ఎలిమెంట్స్, బన్నీ స్టైలిష్ యాక్షన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందే ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడటం విశేషం. ఇదిలా ఉంటే, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ప్రశాంత్ నీల్-అల్లు అర్జున్ కాంబినేషన్ పట్టాలెక్కడానికి మరికొంత కాలం వేచి చూడాల్సిందేనని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి తన తదుపరి భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రాబోతుండటంతో నీల్ పూర్తి సమయాన్ని దీనికే కేటాయించాల్సి వస్తోంది. తన పనితీరులో ఎక్కడా రాజీపడని నీల్, 'ఎన్టీఆర్‌నీల్' ప్రాజెక్ట్ రెండు భాగాలను పూర్తి చేసిన తర్వాతే ఇతర సినిమాలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఈ షెడ్యూల్ సంక్లిష్టత కారణంగానే బన్నీతో ఆయన చేయబోయే సినిమా కొంత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. మరోవైపు అల్లు అర్జున్ కాల్ షీట్లు కూడా పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 'రాకా' సినిమాపై దృష్టి సారించిన ఐకాన్ స్టార్, అది పూర్తయిన వెంటనే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తన 23వ చిత్రాన్ని ప్రారంభించాల్సి ఉంది.

లోకేష్‌తన సినిమాటిక్ యూనివర్స్‌తో ఇప్పటికే సంచలనం సృష్టించిన నేపథ్యంలో, బన్నీతో ఆయన చేసే సినిమా ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి అందరిలోనూ ఉంది. అట్లీ, లోకేష్ వంటి స్టార్ డైరెక్టర్లతో వరుసగా పని చేయాల్సి ఉండటంతో, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కోసం సమయం సర్దుబాటు చేయడం బన్నీకి కూడా సవాలుగా మారింది. ఈ ఇద్దరు స్టార్స్ తమ ముందున్న బాధ్యత లను పూర్తి చేసే వరకు ఈ క్రేజీ కాంబో సెట్స్‌పైకి వెళ్లడం కష్టమే. అల్లు అర్జున్, ప్రశాంత్ నీల్‌కలయికలో సినిమా అంటే..అది కేవలం ఒక ప్రాంతీయ చిత్రంలా కాకుండా, భారతీయ చలనచిత్ర స్థాయిని పెంచేలా ఉంటుందనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు.

## క్రేజీ సీక్వెల్ 'ఆవేశం 2'

# పుష్ప యాక్టర్ ఫహద్ ఫాసిల్ ఏం చెప్పాడంటే..?



తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న మాలీవుడ్ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు ఫహద్ ఫాసిల్. ఈ క్రేజీ యాక్టర్ నటించిన మాలీవుడ్ యాక్షన్ కామెడీ డ్రామా ఆవేశం.రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్ట్ చేశాడు. సుమారు రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్ పోషించిన రంగ పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.కాగా ఈ క్రేజీ చిత్రానికి సీక్వెల్ రాబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. తాజాగా ఓ ఈవెంట్‌లో సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చాడు ఫహద్ ఫాసిల్. ఆవేశం 2 ఉంటుందని అధికారికంగా ప్రకటించాడు. సీక్వెల్ 2027 లేదా 2028లో మొదలు కానుందని కూడా క్లారిటీ ఇచ్చాడు. డైరెక్టర్ జీతూ మాధవన్ సూర్యతో చేస్తున్న తన తొలి తమిళ చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీతోపాటు ఫహద్ ఫాసిల్ కమిట్ మెంట్స్ పూర్తయిన తర్వాత ఆవేశం 2 సెట్స్‌పైకి వెళ్లనుందట. మొత్తానికి పుష్ప యాక్టర్ అభిమానులు, మూవీ లవర్స్‌కు ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి.ఓ వైపు ఫహద్ ఫాసిల్ అండ్ టీం కామిక్ టైమింగ్.. మరో యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే ఆవేశం చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న ఆవేశం 2 అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఆవేశం చిత్రాన్ని ఫహద్ ఫాసిల్-నజ్రియా నజీమ్, అనన్ రషీద్ సంయుక్తంగా నిర్మించారు.


# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

## డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈక్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

# ఏడేళ్ల తర్వాత... మళ్లీ వస్తున్న 'మడోన్నా'



పాప్ సంగీత ప్రపంచానికి రాణిగా పేరుగాంచిన మడోన్నా.. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సంగీత ప్రియులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. 67 ఏళ్ల ఈ సింగర్, తన 15వ స్టూడియో ఆల్బమ్‌కు సంబంధించిన వివరాలను మరో రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. 2019లో వచ్చిన 'మేడమ్ ఎక్స్' తర్వాత మడోన్నా నుంచి వస్తున్న ఆల్బమ్ ఇదే కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఆల్బమ్‌ను మడోన్నా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఆమె ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. 2023లో సెప్సిస్‌తో ప్రాణాపాయం నుంచి బయటపడగా, ఆ తర్వాత ఏడాది తన సోదరుడు క్రిస్టోఫర్‌ను కోల్పోయారు. ఈ అనుభవాలన్నీ ఆమె కొత్త ఆల్బమ్‌లో ప్రతిబింబిస్తాయని తెలుస్తోంది. 2005లో తనకు బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన 'కన్ఫెషన్స్ ఆన్ ఏ డ్యాన్స్ ఫ్లోర్' ఆల్బమ్ ప్రొడ్యూసర్ స్టువర్ట్ ప్రైస్‌తో మడోన్నా మళ్లీ పనిచేస్తున్నారు. ఇది ఆల్బమ్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. మరోవైపు, ఈ ఆల్బమ్‌లో పాప్ స్టార్ బ్రిట్నీ స్పియర్స్‌తో కలిసి పనిచేసేందుకు మడోన్నా ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సుమారు 23 ఏళ్ల క్రితం 'మీ ఎగైనెస్ట్ ది మ్యూజిక్' పాటతో వీరిద్దరూ సంచలనం సృష్టించారు. బ్రిట్నీ ఒక అద్భుతమైన కళాకారిణి అని, ఆమెతో కలిసి పనిచేయడానికి మడోన్నా ఆసక్తిగా ఉన్నారని బ్రిట్నీ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com